# పక్కా ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి



2వ పేజీలో...




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 04, జూలై 2025 | 16 పేజీలు




# పెరిగిన విద్యార్థుల సంఖ్య

2 లో..

- ప్రభుత్వ పాఠశాలల వైపు ముగ్గు ..
- ఫలించిన బడి బాట కార్యక్రమం
- గత సంవత్సరం 54140 మంది విద్యార్థులు
- ఈ సంవత్సరం 57,754 మంది విద్యార్థులు
- పెరిగిన విద్యార్థినిలు సంఖ్య 3322
- 50 నుండి 350 వరకు పెరిగిన విద్యార్థులు
- ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు ఉపాధ్యాయుల సంఖ్య పెంచడంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ఉత్సాహపడుతున్నారు. ప్రతి సబ్జెక్టులో ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు క్రీడలు నేర్పించడం, విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టడం జిల్లాలో అన్ని తరగతులలో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 10వ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో నాల్గవ ర్యాంకు సాధించింది.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యం

- పిహెచ్‌సిలో ప్రసవాలు జరిగేలా కార్యాచరణ
- అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు నాటాలి
- మండలంలో నీటి కాల్వలలో సిల్ట్ పూర్తి స్థాయిలో తొలగించాలి
- పాలకుర్తిలో కలెక్టర్ విస్తృత పర్యటన : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



16వ పేజీలో...

గోదావరిఖని, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పాలకుర్తి మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం విస్తృతంగా పర్యటించారు.






# చేయి చేయి కలిపిన ఆదివాసీలు..

# అధికారులు ఉన్నా లేనట్లే..

- గిరిజనుల కాయ కష్టంతోవాగుపై వంతెన నిర్మాణం
- ఆదివాసీల ఐక్యతను చాటి చెప్పిన ముత్తారం గిరిజనులు
- ఒంటి కట్ట వాగుపై సిమెంట్ పైపులతో తాత్కాలిక నిర్మాణం
- ఆదివాసీల సంకల్పం ముందు తలవంచిన ఒంటికట్ట వాగు

2 లో..



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం), ప్రభాతవార్త : ప్రతి ఏటా బడ్జెట్ లో వేల కోట్ల గిరిజన ఉప ప్రణాళిక నిధుల కేటాయింపులు చేస్తున్నామని ... అడవి బిడ్డల బతుకులు మార్చడానికి అడుగులు వేస్తున్నామని ప్రగల్బాలు పలికే పాలకులు నివ్వేర పోయేలా ఆదివాసీలు వాగు పై నిర్మించిన వంతెన గురించి ప్రభాత వార్త కథనం..ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన ఆదివాసి గూడెల ప్రజల తలరాత మారడం లేదని చెప్పే సంఘటనకు సజీవ సాక్షంగా నిలిచిన ఘటన ఇది.







# పక్కా ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలి

మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్.

వసతుల సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి

మేడారంలో చేపట్టే పనులను శాశ్వతంగా నిలిచేలా ఉండాలి

కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాస్టర్ ప్లాన్ నివేదిక సమర్పించాలి

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త**

రెండేళ్లకోసారి జరిగే మేడారం మహా జాతర సందర్భంగా చేపడుతున్న పనులు శ్వాశతంగా నిలిచేలా పనులను పూర్తి చేయాలని, ప్రతి జాతరకు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ పనులు చేపడుతున్నమని తెలంగాణ ఎండోమెంట్ ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్యర్ అన్నారు. గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అడ్వైజర్ గోవిందహరి లతో కలిసి శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా సౌకర్యాల ఏర్పాటు కొరకు స్టూడియో వన్ ఆర్కిటెక్టర్ రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలన, పూజారులు, అధికారులతో చర్చించుటకు సమావేశ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మేడారం వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనుల మాస్టర్ ప్లాన్ నివేదికను కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పక్కా ప్రణాళికతో రూపొందించాలని అన్నారు. కోటిన్నర భక్తులు హాజరయ్యే ఈ నాలుగు రోజుల జాతరకు జిల్లా యంత్రాంగం తగిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని అన్నారు. ప్రతి జాతరకు కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నమని, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అంతుముందు జంపన్న వాగు, చిలుకలగుట్ట, కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయంను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎండోమెంట్ అడ్వైజర్ గోవిందహరి తో కలిసి మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకోగా సమ్మక్క సారలమ్మ పూజారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికి గద్దెలపైకి తోడుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంత రావు, ఈఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, పూజారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెరిగిన విద్యార్థుల సంఖ్య

ప్రభుత్వ పాఠశాలల వైపు ముగ్గు .. ఫలించిన బడి బాట కార్యక్రమం

ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం 54140 మంది విద్యార్థులు

ఈ సంవత్సరం 57,754 మంది విద్యార్థులు

పెరిగిన విద్యార్థినిలు సంఖ్య 3322, విద్యార్థులు 392,

ప్రతి పాఠశాలలో 50 నుండి 350 వరకు పెరిగిన విద్యార్థులు

భీమారం మండలంలో 68, మెట్పల్లి మండలంలో 65 మంది

విద్యార్థులు తగ్గిన వైనం .. ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు

చూపుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ పాఠశాలలో మోలిక వసతులతో పాటు ఉపాధ్యాయుల సంఖ్య పెంచడంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ఉత్సాహపడుతున్నారు. ప్రతి సబ్జెక్టులో ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు క్రీడలు నేర్పించడం ,విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టడం జిల్లాలో అన్ని తరగతులలో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం తోపాటు రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 10వ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో నాల్గవ ర్యాంకు సాధించింది. దీంతో జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల లో చేర్పించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహం చూపారు. కాలా జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. కాగా జిల్లాలో ప్రభుత్వ ,జిల్లా, మండల్ పరిషత్ పాఠశాలలతో పాటు మడల్ స్కూల్ ,కేజీబీవీ పాఠశాలలలో లోని ఒకటి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం పెరిగింది. కాగా 2024 ,2025 విద్యా సంవత్సరం కంటే 2025 ,2026 విద్యా సంవత్సరంలో అదనంగా 3614 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరినారు. అందులో విద్యార్థినిలు 3222 మంది కాగా విద్యార్థులు 392 మంది ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయినారు. ఇందులో భాగంగా జిల్లాలో 2025 2026 విద్యా సంవత్సరంలో మండలాల వారిగా నూతనంగా చేరిన విద్యార్థుల సంఖ్య బీర్పూర్ మండలంలో 70 మంది విద్యార్థులుపపెరిగినారు, అలాగే బుగ్గారం మండలంలో 120 మంది ధర్మపురి మండలంలో 300 మంది ఎండపల్లి మండలంలో 35 మంది గొల్లపల్లి మండలంలో 188 మంది ఇబ్రహీంపట్నం మండలంలో 226 మంది, జగిత్యాల పట్టణంలో 121 మంది జగిత్యాల రూరల్ లో 26 మంది కథలాపూర్ మండలంలో 275 మంది కొడిమెల మండలంలో 73 మంది కోరుట్ల మండలంలో 158 మంది మల్లాపూర్ మండలంలో 179 మంది మల్యాల మండలంలో 881 మంది మేడిపల్లి మండలంలో 160 మంది, పెగడపల్లి మండలంలో 266 మంది రైకల్ మండలంలో 280 మంది సారంగాపూర్ మండలంలో 22 మంది వెలకటూరు మండలంలో 347 మంది విద్యార్థిని విద్యార్థుల సంఖ్య పెరగగా భీమారం మండలంలో 68 మంది మెట్టుపల్లి మండలంలో 65 మంది విద్యార్థులు గత సంవత్సరం కంటే తగ్గారు. కాగా 20 24 ,2025 సంవత్సరంలోకొన్ని ప్రభుత్వ పాఠశాలలు పదవ తరగతిలో వందకు వంద శాతం విద్యార్థులు పాస్ కావడం తో ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లి దండ్రులకు నమ్మకం కలిగింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోతమ పిల్లలను చేర్పించడానికి ముందుకు రావడంతో పాటు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించడం విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమై తమ బోధిస్తున్న విద్యపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం వారిని మెప్పించడంతోపాటు విద్యార్థుల సంఖ్య పెరగడానికి ప్రత్యేక కృషి చేశారు. అంతేకాకుండా జిల్లా విద్యాధికారి కె రాము ప్రత్యేక చొరవ తీసుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి జిల్లాలోని మండల విద్యాధికారితోపాటు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం విద్యార్థులకు ప్రైవేటు కాసులు నిర్వహించడం విద్యార్థులకు టిఫిన్స్ స్నాక్స్ ను ఏర్పాటు చేయడం తో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 50!! విద్యార్థులు 500 మార్కుల పైన సాధించారు. అంతేకాకుండా రాష్ట్రంలో పదో తరగతిలో జగిత్యాల జిల్లా నాలుగో ర్యాంకు సాధించడంతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు చేర్పించడానికి ముందుకు రావడం జరిగింది. అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు తో పాటు కొన్ని పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడం, విద్యావంతులైన టీచర్లు లేకపోవడం, విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించడానికి ఉత్సాహపడుతున్నారు. అంతేకాకుండా ఈ సంవత్సరం జగిత్యాల పట్టణంలోని బాలికలు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తి స్థాయిలో నిండిపోవడంతో అదే పాఠశాలలో చదువుకోవడానికి ప్రజా ప్రతినిధుల రికమండేషన్ లెటర్లు, తెచ్చుకోవడం గమనార్హం. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్య బోధించడం తో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం తోనే ప్రభుత్వ పాఠశాలలపై నమ్మిక వెరిగి తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ముందుకు వస్తున్నారు. పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించడం..

**ఉపాధ్యాయులు బడిబాట సమ్మర్ క్యాంపు నిర్వహించడం.**



జగిత్యాల జిల్లాలో ఉపాధ్యాయులు బడిబాట, కార్యక్రమంలో పాటు వేసవి సెలవులలో సమ్మర్ క్యాంపులు నిర్వహించడం విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేయడంతో పాటు 2024 ,2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో రాష్ట్రంలో జిల్లా నాలుగోవ ర్యాంకు రావడం అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు 50!! పైగా 500 మార్కులు సాధించడం తోపాటు, ఉపాధ్యాయులు వారి వారి సబ్జెక్టులలో ఉత్తమ మార్కులు సాధించడానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో మోలిక వసతులు పెరగడం ప్రతి విద్యార్థి ని విద్యార్థు లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రభుత్వ పాఠశాల లో ఈ సంవత్సరం ప్రతి మండలంలో 50 నుండి 350 మంది విద్యార్థుల సంఖ్య పెంచడం జరిగిందని పేర్కొన్నారు.

**కే రాము జిల్లా విద్యాధికారి జగిత్యాల జిల్లా..**

# చేయి చేయి కలిపిన ఆదివాసీలు..

## అధికారులు ఉన్నా లేనట్లే..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం), ప్రభాతవార్త :**

ప్రతి ఏటా బడ్జెట్ లో వేల కోట్ల గిరిజన ఉప ప్రణాళిక నిధుల కేటాయింపులు చేస్తున్నామని ... అడవి బిడ్డల బ్రతులు మార్చడానికి అడుగులు వేస్తున్నామని ప్రగల్బాలు పలికే పాలకులు నివ్వేర పోయేలా ఆదివాసీలు వాగు పై నిర్మించిన వంతెన గురించి ప్రభాత వార్త కథనం..ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన ఆదివాసి గూడెల ప్రజల తలరాత మారడం లేదని చెప్పే సంఘటనకు సజీవ సాక్షంగా నిలిచిన ఘటన ఇది. ఎన్నో ఏండ్ల నుండి గోస పడుతున్న సమస్యకు ఐక్యంగా గిరిజనులు ముగింపు పలికారు. ప్రతి ఏటా వానాకాలం వారిపాలిట శాపంగా మారుతోంది. వానాకాలం వచ్చిందంటే ముత్తారం గ్రామం లోని ఆదివాసీల గుండెల్లో భయం మొదలు అవుతుంది. వర్షాల కారణంగా కొండలు కోనల నుండీ గ్రామం చుట్టూ ప్రవహిస్తూ ఉంటుంది. ఈ మూడు నెలలు బాహ్య ప్రపంచం తో పూర్తిగా సంబంధాలు తెగిపోతాయి. అనారోగ్య సమస్యలు వచ్చినా, గర్భవతులు ప్రసవం జరగలన్నా వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రి కి రావాలి. కానీ వానాకాలం సమయం లో ఒంటి కుంట వాగు ఉధృతంగా పొంగుతున్న సమయం లో ప్రతి ఏడాది ఇద్దరు ముగ్గురు ఆదివాసీలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఆదివాసుల అభివృద్ధి కోసం ఆవిర్భవించిన ఐటీడీఏ పాలకవర్గం తలదించుకోవాల్సిన సందర్భం ఇది. ఓనమాలే తెలియని నిరక్షరాశుల సంకల్పం ముందు ఒక విధంగా ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం చెందిదనే చెప్పాలి. ఈ ఘటనకు వేదికగా నిలిచిన ఒంటి కట్ట వాగు పై ఆదివాసీలు ఒక్కటై తాత్కాలిక వంతెన నిర్మించుకున్న సంఘటన ఇది. విషయ పూర్వపరాలలోకి వెళితే ఒంటికట్ట వాగు సమీప ఆదివాసీలు ఐక్యతను చాటి చెప్పారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకు అనే మాటను ఆదివాసీలు అక్షర సత్యం చేస్తూ ఏకంగా వాగు పై వంతెన నిర్మించారు. ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు సమస్య పరిష్కరిస్తాయని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసి అలసిపోయిన అడవి బిడ్డలు నడుంబిగించారు. ఐక్యంగా చేతులు కలిపి ఎన్నో ఏండ్లుగా ఇబ్బంది పడుతున్న వాగు సమస్యను పరిష్కరించుకున్నారు. ఐక్యమత్వమమే మహాబలం అనే సూక్తిని నిజాన్ని ఆచరించి ఆధునిక సమాజానికి సాటి చెప్పారు.(నూగూరు) వెంకటాపురం మండలం ఆలుబాక పంచాయతీ పరిధిలోని ముత్తారం గ్రామ ఆదివాసీలు ఐక్యతగా సమస్య పరిష్కరించుకొని ఆదర్శంగా నిలిచారు. ఎన్నో ఏండ్లుగా వాగుపై వంతెన కోసం ప్రభుత్వాలకు మొర పెట్టుకున్న అధికారులు స్పందించకపోవడంతో ఆదివాసీలే ముదడుగు వేశారు . ఆదివాసీ లందరు ఐక్యంగా ఒంటి కుంట వాగుపై సిమెంట్ పైపులు వేసి తాత్కాలిక వంతెన నిర్మించుకున్నారు. ఈ గూడెం లో సుమారు 120 కుటుంబాలు నివసిస్తుండగా, వర్షాకాలంలో వాగులు పొంగితే బాహ్య ప్రపంచంతో సంబంధం పూర్తిగా తెగిపోతుంది. ఆలుబాక ప్రధాన రహదారి నుండి ముత్తారం దాదాపు 4.5 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో, రాకపోకలకి ఇదే మార్గం. అయినా ఇన్నాళ్లుగా కనీస రోడ్డు, వంతెన వంటి మోలిక వసతులు లేకుండా జీవితం సాగిస్తున్న ఆదివాసీలు చివరకు తమ శక్తి సామర్థ్యాలతో వంతెన నిర్మించుకున్నారు. గ్రామ పెద్దలు కుంజా సూరిబాబు, బొగ్గుల లక్ష్మయ్య, బాడిశ కన్నయ్య, సోడి గోపి గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.





# నెల నెలా ఆదాయం పొందేలా మార్కెట్ ఏర్పాటు చేసుకోవాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రెజిన్ ఆర్ట్స్ శిక్షణ నేర్చుకున్న మహిళలు ఆర్టికల్స్ తయారు చేసి నెల నెలా ఆదాయం పొందేలా మార్కెట్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డిఆర్‌డిఏ కార్యాలయాన్ని సందర్శించారు. రిజెన్ ఆర్ట్స్ శిక్షణ పొందిన మహిళలు ఎటువంటి యంత్రాల సాయం లేకుండా చేతితో తయారు చేసిన వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య పెద్దపల్లి ఆధ్వర్యంలో వివిధ స్వశక్తి సంఘాలకు చెందిన 30 మందికి మహిళలు రెజిన్ ఆర్ట్స్ లో శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అదనపు



గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, డిపిఎంలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# జులై 12,13 రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక తరగతులను విజయవంతం చేయండి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



విద్య యొక్క పాత్ర సమాజ మార్పుకు చాలా ముఖ్యమైనది. ఇది వ్యక్తులను జ్ఞానాన్ని, నైపుణ్యాలనూ మరియు విలువలతో సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి అందించాల్సిన విద్యను పాలకుల నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అన్నారు.గురువారం జిల్లకేంద్రం లో రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక తరగతులను కరపత్రాల ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ .రాష్ట్రం ఏర్పడ్డాక, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థలో బలమైన మార్పులు వస్తాయని తెలంగాణ సమాజం ఆశించింది. కానీ ఆ స్థాయిలోనే గత పాలకుల మాటలు కోటలు దాటాయి తప్పా ?కానీ ఆచరణ గడప దాటలేదనీ వారి నిరక్ష ్యం మూలంగా, పాలన మారితే, విద్యా వ్యవస్థ మారడానికి ఒక మేరకు అవకాశం ఉంటుందని తెలంగాణ సమాజం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే నేడు విద్యావ్యవస్థ కోలుకోలేని విధంగా తయారయింది అన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంగాఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు,జర్నలిస్ట్ పిల్లలకు 50 !! ఫీజు లు రాయితీ ఇవ్వకుండా విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ 8000వేల కోట్లు బెస్ట్ అవైలబుల్ 200వందల కోట్లు విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలతో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత ఐదేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రాకపోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్థోమత లేక పీజీ ఇతర వృత్తివిద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థుల విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు. ఇద్దరూ మినిస్టర్స్ ఉన్న విద్యార్థుల సమస్యను కనీసం అసెంబ్లీలో గాని క్యాబినెట్ సమావేశంలో కానీ మాట్లాడకపోవడం జిల్లా ప్రజానీకాన్ని నిర్లక్ష్యం వహించడమేనన్నారు. శాస్త్రీయ విద్యనే ధ్యేయంగా, అందరికీ సమానమైన ఉచిత విద్య, వైద్యం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి ఎస్ యూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో నూతన ఒరవడితో ముందుకు సాగడానికి జులై 12,13 ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంగా పి డి ఎస్ యూ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక తరగతులను నిర్వహించబోతున్న కావున విద్యావంతులు ,సామాజిక వాదులు ,విద్యార్థులు విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ అభిరామ్ సాయి వినయ్ కౌశిక్ శ్రీను రామ్ రమేష్ రాజేష్ వినయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



షీ టీమ్ ఇన్‌ఛార్జి ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో అప్పన్నపేటలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్నేహలత, మోనిక, సురేష్, భరోసా కో ఆర్డినేటర్ అశ్రీతా, సపోటర్ సింధు, రిసెప్షనిస్ట్ అనూష, హెడ్ మాస్టర్ పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన సాయి సచ్చరిత్ర పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రం కృష్ణానగర్ లోని, శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సాయి సచ్చరిత్ర పారాయణం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. గురువారం నుంచి మళ్లీ గురువారం వరకు ఈ పారాయణం కొనసాగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆషాడ పౌర్ణమి పురస్కరించుకొని సామూహిక శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణం జరుగుతుంది. ఈ రోజు కూడా 108 మంది భక్తులు సామూహికంగా శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణం ప్రారంభించారు. ఉదయం సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పఠ ణం, సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం, మహా హారతి జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు వేణుమాధవాచార్య, ప్రముఖ పండితులు నారాయణ శర్మ, కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. ఈనాటి కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, వొద్దినేని పురుషోత్తం రావు, అయిల్ నేని రాం కిషన్ రావు, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తౌటు రవిచంద్ర, కంచి కిషన్, సిరపరపు రాజలింగం, యాదగిరి మారుతి రావు, చిలుక మారి గంగాధర్, కడలి రామకృష్ణారావు, భక్తులు, మాతలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని మృతదేహంగురువారం ఉదయం సమయంలో గొర్రెల కాపరి తన గొర్రెలను మేపుతూ రుద్రంగి శివారులోని చింతలగుట్ట వద్దకు వెళ్లగా గుర్తు తెలియని కుళ్లిపోయిన స్థితిలో ఉండి చెట్టుకి కొబ్బరి తాడుతో ఉరి వేసుకొని ఉండి తల కొబ్బరి తాడుతో చెట్టుకు వేలాడుతూ, మొండెం చెట్టు కింద పడి ఉంది ఇది గమనించిన గొర్రెల కాపరి సమాచారం ర్నుద్రగి పోలీసులకు తెలుపగా వారు సంఘటన స్థలానికి చేరుకొని గుర్తు తెలియని మృతదేహం కుళ్లి పోయి ఉండి గుర్తుపట్టలేని స్థితిలో వున్న పుర్రె చెట్టుకి కొబ్బరి తాడుతో ఉరి వేసుకొని ఉంది. సుమారు 20 నుండి 30 రోజుల కింద జరిగి ఉండవచ్చునని మొండానికి ఫుల్ చేతులతో ఉన్న అంగీ,నీలి రంగు డబ్బాలు ఉన్న లుంగి కలదు.దీని ఆధారంగా రుద్రింగి ఎస్ఐ బి. శ్రీనివాస్ అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని మృతదేహం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని. శవం యొక్క ఆనవాళ్లు గుర్తు పడితే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ బి.శ్రీనివాస్ రుద్రంగి ప్రజలను కోరడం జరిగింది.

# హార్ట్ స్ట్రోక్ తో సుందరగిరి మాజీ సర్పంచ్ మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం సుందరగిరి మాజీ సర్పంచ్ చిట్టంపల్లి సత్యనారాయణ హార్ట్ స్ట్రోక్ తో బాధపడుతూ హాస్పిటల్ కు తీసుకు పోయేంత సమయంలోనే బుధవారం రోజున మధ్యాహ్న సమయంలో హన్మకొండ లో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ లో ప్రొఫెసర్ గా పనిచేసిన వీరు రిటైర్డ్ అనంతరం గ్రామ సేవ చేయాలానే ఉద్దేశ్యం తో 2009 ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. అయిదు సంవత్సరాలపాటు మృధుస్వభావిగా, ప్రజా సేవలో, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన సర్పంచ్ గా చక్కటి పేరు తెచ్చుకున్నారు. వారి అకాల మృతి పట్ల గ్రామం లో విషాద ఛాయాలు అలుముకున్నాయి. అంత్యక్రియలు శనివారం రోజున హన్మకొండ లో జరుగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

ధర్మపురి, ప్రభాతవార్త:



కుటుంబ సభ్యులతో గొడవ పడి క్షణికావేశంతో ధర్మపురికి చెందిన ఓ వివాహిత గురువారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి కి చెందిన అల్లకొండ శ్రీవాణికి భర్త సమ్మయ్యతో గతంలో గొడవలు జరిగాయి. దాంతో పెద్ద మనుషుల సమక్షంలో సద్దుమణిగినప్పటికీ కొన్నిసార్లు తమ పిల్లలతో గొడవ పడేది. గురువారం శ్రీవాణి తమ పిల్లలతో గొడవ పడి,ఆవేశంగా ఇంట్లోకి వెళ్లి తలుపులు బిగించి చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు, బంధువులు తలుపులు పగలగొట్టి లోనికి వెళ్లి ఆమెను ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

# జగిత్యాల సిఐకి సన్మానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ ని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ప్రజలతో మమేకమై శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని సి ఐ కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుడు మండలోజు ప్రసాద్, వ్యాపార వేత్త రమేష్ రెడ్డి ఉన్నారు.



# చిన్నారుల ఉజ్వల భవిష్యత్ కు అంగన్వాడీలే పునాది

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**మేడిపల్లి మండల పరిధిలోని పలు అభివృద్ధి**
**కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**
**ఒడ్యాడ్ గ్రామంలో 20 లక్షలతో నూతన**
**గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన**



**భీమారం,మేడిపల్లి, ప్రభాతవార్త :** చిన్నారుల ఉజ్వల భవిష్యత్ కు అంగన్వాడీలే పునాది అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉమ్మడి మేడిపల్లి లో గురువారం పర్యటించారు. భీమారం మండలంలోని గోవిందార్రం, మన్నెగూడెం, భీమారం మండల కేంద్రంలో రూ. 36 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, ఒడ్యాడ్ గ్రామంలో రూ. 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన శంకుస్థాపన చేశారు. మండలం లోని వెంకట్రావుపేట గ్రామంలో డిపిఈపీ నిధులతో నిర్మించిన ప్రహరి గోడ ను ప్రారంభించారు. మేడిపల్లి మండల కేంద్రంలో రూ.10 లక్షల విలువ గల 30 ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయ కుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్,10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన పనులు చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. గోవిందారం గ్రామంలో ఊర చెరువు లోకి సూరమ్మ ప్రాజెక్టు నుండి నీటిని తీసుకువచ్చే విధంగా పైప్ లైన్ నిర్మాణం చేవడుతున్నామని తెలిపారు.ఉపాధ్యాయులు చెప్పేది వింటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు పోవాలని పిలుపు ఇచ్చారు..ప్రభుత్వం నాణ్యమైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రజా ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలను చేపట్టిరన అన్నారు.. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పేది సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు..

**నెరవేతున్న పేద ప్రజల స్వంత ఇంటి కల...** గత పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా స్వంత ఇంటి నిర్మాణం నేడు ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుందన్నారు. ఆనాడు ఇందిరమ్మ హయంలో ఇంటి కల సాకారం అయితే నేడు మళ్ళీ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని అన్నారు..మొదటి దశలో ఇల్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. మరో విడుతలో ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు.

**వేణుగోపాల స్వామి సేవలో ప్రభుత్వ విప్.....** మేడిపల్లి మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.. ఇటీవలే మంజూరు చేసిన 45 లక్షల ప్రొసీ డింగ్ కాపీలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బోనగిరి నరేష్, పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ, భీమారం తహశీల్దార్ రవికిరణ్, ఎంపీడీఓ నీరజ, మండల ఎంపీవో, ప్రాజెక్టు అధికారి మమత, ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, కాంప్లెక్ హెడ్మాస్టర్ వడ్లకొండ గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యధం వినోద్, గల్ఫ్ ఎన్నారై కమిటీ మెంబర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేశ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, సూపర్వైజర్స్ సైనీమాత్యా, భాగ్యలక్ష్మి, మండల స్థాయి అధికారులు, పెడిమల్ల గంగాధర్, చెన్నమనేని నర్సింగరావు, ఉమ్మిడి రవి, గంట గంగారాజం, ఉత్కం శంకర్ గౌడ్, తోకల నరసయ్య, లచ్చ నాయక్, దాసరి గణేష్, పుప్పాల కొమురయ్య, కానుగంటి శ్రీను, రాజా గౌడ్, అంగడి ఆనంద్, మాజీ జడ్పీటీసీ జలెందర్,మాజీ ఎంపీపీ ఇజ్రయిల్,ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజీ సర్పంచులు బొంగోని రాజగౌడ్, నాయకులు పుల్లూరి దేవయ్య, దాసరి శంకర్, శ్రీనివాసరావు, బలగం రాజేష్, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు రుణం తీసుకుని మరణించిన మహిళా సంఘ సభ్యుల బీమా చెక్కును పంపిణీ

*భీమారం, ప్రభాతవార్త :*



భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన అందె రజిత రూ. 1 లక్ష 55వేల 630, మొత్కరావుపేట గ్రామానికి చెందిన పోగుల రాజవ్వ అనే మహిళా సంఘ సభ్యురాలు రూ.85వేల బ్యాంకు రుణం తీసుకుని మరణించిన అనంతరం మంజూరైన లోన్ రూ 2 లక్షల 40వేల 630 బీమా చెక్కును గౌరవ ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ సంఘ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలలో ఉన్న సభ్యులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా లోన్ బీమా, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. మహిళా సంఘ సభ్యులు లోన్ తీసుకుని అనుకోకుండా మరణిస్తే వారికి సంబంధించిన లోన్ ను ప్రభుత్వమే కడుతుందని, ప్రజా ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఎంతోచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ వినోద్ కుమార్, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి. ఇన్చార్జ్ ఏపిఎం రత్నాకర్, సీసీలు, వివోఏ లు, మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

## వ్యాస పౌర్ణమి కి గ్రంథాలయ చైర్మన్ కి ఆహ్వానం

*చొప్పదండి ప్రభాతవార్త,*

మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాస పౌర్ణమి సందర్భంగా బాసరలో నిర్వహించే ఉత్సవాలకు ఆహ్వానించారు ఈ మేరకు బాసర ఆలయ ఈవో , బాసర పండితులు ఆయనను ఈనెల 8 ,9, 10, తేదీలలో నిర్వహించే వ్యాస పౌర్ణమి అనగా గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా బాసర నిర్వహించే కార్యక్రమాలకు హాజరు కావాల్సిందిగా మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లయ్య తప్పకుండా హాజరవుతానని తెలిపారు..

## పీరిలను దర్శించుకున్న ఎమ్మెల్యే

*కోరుట్ల, ప్రభాతవార్త :*

పట్టణంలోని ఐలాపూర్ దర్వాజా అసుర్ఖానాలో ప్రతిష్టించిన పీరిలకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల దర్శింమకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వెంట నాయకులు పేర్ల సత్తయ్య, కాశిరెడ్డి మోహన్ రెడ్డి లతో పాటు నిర్వాహకులున్నారు



## అనాధలకు సేవ చేయడమే పిఎంకె ఫౌండేషన్ లక్ష్యం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



అనాధలకు, అభాగ్యులకు, పేద పిల్లలకు సేవ చేయాలనే లక్ష్యం, సంకల్పంతోనే పిఎంకె ఫౌండేషన్ స్థాపించామని పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ తెలిపారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన చిన్నారులకు చేయూతనందిస్తున్న పిఎంకే ఫౌండేషన్ నిర్వాహకులను ప్రధానోపాధ్యాయులు దెబ్బట రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్, ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్, విద్యా కమిటి చైర్మన్ గుండ్ల రాజు, బండారి శ్రీనివాస్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## జీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అమోఘం

*భీమారం, ప్రభాతవార్త :*



జీడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ సేవలు అమోఘమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో జీడ్స్ స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో నిర్మించిన డిపిఈపీ ప్రహరీ గోడ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించిన అంగడి ఆనంద్ ను అభినందిస్తూ, ఆనంద్ కు నాన్న మీద ఎంత ప్రేమ ఉందో ఆనంద్ చేస్తున్న కార్యక్రమాలను చూస్తే అర్థం అవుతుందన్నారు. తన సొంత ఖర్చులతో డిపిఈపి స్కూల్ కు రెండు లక్షల విలువ గల ప్రహరీ గోడ నిర్మించి నాచేతుల మీదుగా ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని, ముందు ముందు కూడా ఆనంద్ ప్రజలకు ఉపయోగపడే మరెన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్, నందకిషోర్, సొసైటీ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్, ఎండి మక్బూల్, ఎండి సయ్యద్, కొత్తపల్లి కిరణ్, అమీర్ రాజగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాకాల దృష్ట్యా పకడ్బందీ గా పారిశుద్ధం నిర్వహించాలి

**మున్సిపల్ కమిషనర్ రవీందర్..**
**ఒక మార్పు అభివృద్ధికి మలుపు**



**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 ప్రణాళికలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘంలో కమిషనర్ రవీందర్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా ప్రత్యేక పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని, ప్రజలకి తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కల్పించాలన్నారు. హోమ్ కంపోస్టింగ్, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వర్షపు నీరు ఆగిన గుంతలని గుర్తించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చాలన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ అరుణ్ కుమార్, లక్ష్మీ, టీ.పి.ఎస్ రమ్య, ఆర్.ఐ క్రాంతి, శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రైవేట్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

### -పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలి
### -డీఈఓకీ ఎన్ హెచ్ ఆర్ సి ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రైవేట్ పాఠశాల లలో ఫీజుల నియంత్రణ కు డిఎస్ ఆర్‌సి సమావేశమై 202526 విద్యా సంవత్సరం పీజుల నిర్ధారణ చేయాలి ప్రతి పాఠశాల అకౌంట్ ఆడిట్ మరియు సొసైటీ ట్రస్ట్ ల ఆడిట్ లను ఆర్డీవో స్థాయి జుడిషియల్ అధికారులు ద్వారా చేయించాలిని గురువారం నేషనల్ ఉమెన్ రైట్స్ కౌన్సిల్ ( ఎన్జీవో) ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కె రాము కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఫీజుల వివరాలను పాఠశాల నోటీసు బోర్డుపై విద్యాశాఖ పాఠశాల వెబ్ సైట్ లో ఉందాలిని డి ఎఫ్ ఆర్ సి సమావేశం అనంతరం పాఠశాలల ఫీజుల వివరాలను మీడియా ముఖంగా ప్రకటించాలిని కోరారు.పాఠశాల ఫీజు రసీదులలో విద్యాశాఖ రిజిస్ట్రేషన్ నెంబర్ సొసైటీ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నెంబర్ మరియు పాఠశాల కల్పించే సేవల బట్టి ఫీజుల వివరాలను ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలిని పేర్కొన్నారు.ప్రతి నెలా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి ఆ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలతో పాటుగా టీచర్ల విద్యా అర్హతలు వివరాలు గోడలపై లేదా బోర్డుల పై రాసి ఉంచాలి. టీచర్లకు వారి జీతాలను నేరుగా బ్యాంకు ఖాతాల్లో ప్రతినెలా జమచేయాలి. బోర్డు పై సూచించిన టీచర్లే విద్యా బోధన చేస్తున్నట్లు నిర్ధారించడానికి బోధన సమయంలో వారి ఫోటోలు విద్యాశాఖ వెబ్సైట్లో ప్రతీ రోజు అప్లోడ్ చేయాలి. అలాగే విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 25!! సీట్లను వెనుక బడిన తరగతుల వారికి కేటాయించాలి. నామ్స్ ప్రకారం పాఠశాల భవన నిర్మాణ రక్షణ చర్యలు, క్రీడా ప్రాంగణం మరియు ప్రయోగశాలలు ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం కచ్చితంగా అమలయ్యే విధంగా మండల విద్యాశాఖాధికారి, పేరెంట్ కమిటీల, జిల్లా విద్యాశాఖాధికారుల పర్యవేక్షణలో జరగాలిని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి సంగెపు ముత్తు, పట్టణ అధ్యక్షులు దేవుసింగ్ రాథోడ్, జిల్లా కార్యదర్శి సాతరపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



## మలేసియా సదస్సుకు జగిత్యాల జిల్లావాసి

### -గల్ఫ్ కార్మికుల స్థితిగతులపై అంతర్జాతీయ సదస్సు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మలేసియా రాజధాని కౌలాలంపూర్ లో జరుగుతున్న వలస కార్మికుల అంతర్జాతీయ సదస్సుకు జగిత్యాల జిల్లావాసి, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి హాజరవుతున్నారు. ఈ నెల 4, 5, 6 తేదీలలో బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యుఐ) అనే అంతర్జాతీయ కార్మిక సమాఖ్య, గ్లోబల్ ఆర్గనైజింగ్ అకాడమీ (జిఓఏ) సంయుక్తంగా మూడు రోజుల వలస కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నది. కార్మికుల వలసలు పెద్ద ఎత్తున జరుగుతున్న ఆసియా, గల్ఫ్ దేశాల పరిస్థితులపై చర్చ జరుగుతుందని రాజిరెడ్డి తెలిపారు. నేపాల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా, గల్ఫ్ దేశాల ప్రతినిధులు... కార్మికులను పంపే దేశాలు, ఉద్యోగాలు ఇచ్చే దేశాల మధ్య సమన్వయం గురించి ప్రత్యక్ష చర్చలు జరుపుతారని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన టీజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా గురువారంతెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం కలిశారుఅధ్యక్షుడు సంజీవరాజు, కార్యదర్శి మెన్నేని రవీందర్రావు, ఉపాధ్యక్షుడు రాగం రమేష్, ఉత్తం మహేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి మేనేని శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, గుగ్గిల సత్యనారాయణ, ములకల రాజేష్, వేముల కృష్ణకుమార్, ఎండి ఆజం, కడలి మోహన్ రావు, గోపని నరేందర్ రావు, అట్లా నగేష్, కొప్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలను మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## సేవా భారతి ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో గురువారం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసం సందర్భంగా స్త్రీలు గోరింటాకును ధరించడం ఆనవాయితీగా వస్తుంది. ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు, సేవికాసమితి సేవా భారతి కార్యకర్తలు ఉత్సాహంగా పాటలు పాడుతూ గోరింటాకు వేడుకల్లో పాల్గొన్నారు. గోరింటాకు ఉత్సవం అనాదిగా వస్తున్న ఆచారం అని, వర్షాకాలంలో మహిళలు వివిధ ఇన్ఫెక్షన్ లకు గురికాకుండా ఉండేందుకు ఆరోగ్యపరంగా గోరింటాకు ఎంతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వప్న, రమ, స్రవంతి, స్వరూప, కవోష్ణ, కవిత, వర్షిని, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు సేవలలో ముందుండాలి

### -క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి
### -పునఃశ్చరణ తరగతులతో నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు
### -ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, 108 సిబ్బందికి పునః చ్ఛరణ తరగతులతో మరింత నాణ్యమైన వైద్యం అందిస్తారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ పేర్కొన్నారు.గురువారం కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో 108 సిబ్బందికి నిర్వహిస్తున్న పునఃశ్చరణ తరగతుల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పునఃశ్చరణ తరగతులతో సిబ్బంది మరింత మెరుగైన వైద్యం అందించేందుకు దోహదపడు తుందని అన్నారు. ఈఎంఆర్ఐ ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన బోధకులతో గత మూడు రోజులుగా పునఃశ్చరణ తరగతులను సిబ్బందికి నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తరగతులతో అత్యవసర వైద్య రంగంలో కొత్తగా వచ్చిన మార్పులను సిబ్బంది అన్వయించుకుంటు ఎటువంటి అత్యవసర పరిస్థితిలోనైనా క్షతగాత్రులను రక్షి ంచేందుకు ఈ తరగతులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ డిస్టిక్ మేనేజర్ సయ్యద్. ఇమ్రాన్,పెద్దపల్లి, జగిత్యాల మేనేజర్ కుమార స్వామి,సిరిసిల్ల మేనేజర్ అరుణ్,ట్రెయినర్స్ మహేష్, గజేందర్ ,108 పైలెట్స్,ఈఎంటి లు తదితరులు పాల్గొన్నారు.



## టాటా కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ట్రస్ట్ తో జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవగాహన ఒప్పందం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) జగిత్యాల విద్యార్థుల లో నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు టాటా కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ట్రస్ట్ వారి టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ తో అవగాహన ఒప్పందం (ఎం ఓ యు) కుదుర్చుకుంది. ఈ ఎం.ఓ.యు. ఒప్పందం ప్రకారం కళాశాల గ్రాడ్యుయేట్స్ కు టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ సెక్టార్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ (బి. డి. ఇ) గా పని చేయుటకు కావలసిన శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, కెరీర్ ప్లేస్ మెంట్ మార్గదర్శకత్వం అందించబడతాయి. మెట్పల్లి మండలం వెంకట్రావు పేటలో 42 రోజుల పాటు సాగే ఈ శిక్షణ కు గాను విద్యార్థులకు ఉచిత భోజన, హాస్టల్ వసతి కల్పించబడును. ట్రైనింగ్ అనంతరం సర్టిఫికెట్ ప్రధానం చేయబడును. ఈ ఏం. ఓ.యు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె .రామకృష్ణ, టి ఎస్ కె సి కోఆర్డినేటర్జి .నీరజ, మెంటార్ జి తిరుపతి, డా.ప్రమోద్ కుమార్, చంద్రయ్యా, రహీమ్ వం ‍ప్రసాద్, వాసవి,రామచంద్రం,శ్రీలత, సంగీత,సుజాత,మల్లికార్జున, జమున, టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రతినిధి కట్కం రాజ శేఖర్ మరియ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన భారత్ సురక్ష సమితి సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం భారత్ సురక్ష సమితి కలిశారు జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలలో మరణించిన వారికి జగిత్యాల పురపాలక సంఘం ద్వారా ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని ఎమ్మెల్యే గారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి అమలుకు కృషి చేస్తానని అన్నారు.



## వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### -అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత

జగిత్యాల టౌన్ ప్రబాత వార్త:

వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు.బుధవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లతను పదోన్నతి పొందిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వయోధికుల కేసుల పరిష్కారంలో హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు చేస్తున్న కృషిని అభినందించారు. వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారము చర్యలు ఉంటాయన్నారు..ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు అ పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, దిండిగాల విఠల్, నాయిని సంజీవ రావు, ఎం.డి.జాఫర్, జిల్లా, డివిజన్,మండల ప్రతి నిధులు పాల్గొన్నారు.



# నూతన బోర్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం చిట్టపూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి గారి నిధులు 1,50,000/ ఒక లక్ష యాభై వెల్ రూపాయలతో నూతన బోర్ కు ఈరోజు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారు శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ బి.యస్.లత కి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల టీఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి బి.ఎస్.లత ని ఇటీవలే స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ నుండి అదనపు కలెక్టర్ గా పదోన్నతి ఇస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చిన సందర్భంగా బి.యస్.లత నీ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం టిఎన్జీఓ ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.యస్.లత మాట్లాడుతూ ఉద్యోగులందరం సమన్వయంతో పనిచేసి జగిత్యాల జిల్లాను అని రంగాల్లో ముందు ఉంచడానికి కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండీ. వకీల్, కలెక్టరేట్ ఏ ఓ షాదాబ్ హకీమ్, టిఎన్జిఒ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, నాయకులు సాహెద్ బాబు, రవీందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, శైలజ, శ్రావణి, ఇంద్రజ, ఉద్యోగులు పాల్గొన్నారు

## సింగరేణి ఉద్యోగులు, కార్మికులను నైని బ్లాక్‌కు బలవంతంగా పంపొద్దు

-ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులను, ఉద్యోగులను బలవంతంగా ఒరిస్సాలోని నైని బ్లాక్‌కు పంపొద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఒరిస్సాలోని నైని బ్లాక్ కోసం క్లర్కులను, సెక్యూరిటీ గార్డులను, ఇతర వృత్తులలో పని చేస్తున్న కార్మికులను సర్క్యులర్ జారీ చేస్తూ బలవంతంగా పంపుతుందని, ఇది సరైన విధానం కాదని, దీనిని గుర్తింపు సంఘం ఏఐటియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. ఒరిస్సాలోని నైని బ్లాక్‌కు పంపడం వల్ల కార్మికులు బాషా, కుటుంబాన్ని షిఫ్ట్ చేయడం తదితర ఇబ్బందులకు గురవుతారని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యంకు అవసరం ఉంటే ఎవరైనా కార్మికులు వెళ్ళేందుకు ఇష్టపడితే సర్క్యులర్ జారీ చేయాలని ఆయన సూచించారు. లేకుంటే ఒరిస్సా రాష్ట్రంలో నోటిఫికేషన్ ద్వారా అక్కడి వారిని తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు సయ్యద్ సోహెల్, బండి మల్లేష్, ఎం.ఏ.గౌస్, కొరిమి శ్రావణ్ కుమార్, ఎ.రవికుమార్, పెద్దెల్లి శంకర్, దాసరి రామస్వామి, కల్వల జగన్, నెజిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిజిటి ఫిజిక్స్ హవర్లీ బేస్డ్ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పిజిటి ఫిజిక్స్ హవర్లీ బేస్డ్ పోస్టుకు ఈ నెల 8లోగా దరఖాస్తు చేసుకోవాలి ప్రిన్సిపల్ డాక్టర్ కె.సంతోష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా పీజీలో ఎంఎస్సి ఫిజిక్స్ చేసి ఉండాలని, అదేవిధంగా బిఇడి అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు వారి బయోడేటా సమర్పించాలని, అదేవిధంగా విద్యార్థులు డెమో తరగతి ఇవ్వాలని సూచించారు.

## బురదమయంగా మారిన చెరువు కట్టదారిని చదును చేసిన కాంగ్రెస్ నేతలు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం పోతారం గ్రామంలో చెరువు కట్ట మట్టిదారి వర్షాలతో బురదమయంగా మారింది. దీంతో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ మట్టిదారిని చదును చేశారు. చెరువు కట్టపై ట్రాక్టర్‌తో మట్టి పోయించి చదును చేపట్టారు. దీంతో గ్రామస్తుల రాకపోకలకు అనువుగా మారింది. చదును చేసిన కాంగ్రెస్ నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నర్ర మల్లయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నెత్తెట్ల కిరణ్, మాజీ ఎంపిటిసి భారత లక్ష్మి కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు బత్తుల మల్లయ్య, ఇట్టం గట్టయ్య, వల్లెపు మొగిలి, నర్ర ఓదెలు తదిరతులున్నారు.

## మెరుగైన వైద్యం అందించాలని కోరిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణానికి చెందిన పులి నిర్మల గారు బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతంతో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో నిన్న అడ్మిట్ కాగా వారి భర్త పులి పరశురామ్ గారు దుబాయిలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. కానీ తన భార్య ఈ రోజు అకస్మాత్తుగా అనారోగ్యంతో ఆస్పత్రిలో జాయిన్ అయిందని తెలియగా దుబాయ్ నుండి వాట్సప్ ద్వారా ఎమ్మెల్సీ ఎల్ రమణ గారి కి తెలుపగా ఎమ్మెల్సీ గారు వెంటనే స్పందించి స్థానిక ఆసుపత్రి డాక్టర్ గారితోనీ వెంటనే ఫోన్ లో మాట్లాడి పేషెంట్ కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడ్ రద్దుకై పోరాడుదాం

### సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ రద్దుకై పోరాడుదామని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రచారంలో భాగంగా సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గని వద్ద గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రియాజ్ అహ్మద్, ఐ.కృష్ణ, జి.రాములు, దామోదర్ రెడ్డి, పోగుల శేఖర్ తదితరులు మాట్లాడారు. దేశంలో కార్పొరేట్ సంస్థల పరిశ్రమలకు స్వేచ్ఛ వ్యాపారానికి మరిన్ని లాభాలు పొందడానికి వాటి ఆస్తులు, సంపద రక్షణకై కార్మిక సమ్మెలు, సంఘాలు లేని కట్టు బానిసలుగా పని చేసే శ్రమజీవులు కార్పొరేట్ రంగానికి రావాలని కార్పొరేట్ సంస్థల ప్రతినిధిగా ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం 29 రకాల చట్టాలను నాలుగు కోడలుగా మార్చిందని, వాటి అమలుకు పూనుకుందని లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మిక వర్గం యూనియన్లు ఏర్పాటు చేసుకోవడానికి, సమ్మెలు చేయడానికి కష్టతరంగా ఉంటుందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఈ కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించుటకు, కార్మిక హక్కులను కాపాడుకొనుటకు పరిశ్రమల రక్షణకై దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐక్యవేదిక నాయకులు ఈ.నరేష్ అధ్యక్షత వహించగా, నాయకులు మాతంగి రాయమల్లు, రామచందర్, ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం, దబ్బెట సతీష్, ఎస్.ప్రసాద్, రాజనర్సు, సంతోష్, ఎం.కొమురయ్య, ఎం.రామస్వామి, శ్రీధర్, మల్లేష్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## స్వచ్ఛమైన నీరందించడమే లక్ష్యం

◆ మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన,సురక్షి తమైన తాగునీరు అందించడమే మున్సిపల్ లక్ష్యం అని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు 100 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలో మంచినీటి ట్యాంకుల క్లీనింగ్ మంచినీటి పైప్ లైన్ లీకేజ్ రిపేర్ ను కమిషనర్ మోహన్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. మంచి నీటి సిబ్బందితో కలిసి పట్టణం లోని పలు వార్డులలో మంచినీటి ట్యాంకులు క్లీనింగ్ చేయించడం జరుగుతుందని, ఫిల్టర్ బెడ్ వద్ద ఓవర్ ఫ్లో అయిన నీటిని కచ్చా కాలువ తవ్వించి మురికి కాలువలకు తరలించామని పేర్కొన్నారు.మంచినీటి క్లోరినేషన్ శాతాన్ని క్షుణ్ణంగా ప్రతి ఇంటిలో పరీక్షించడం జరుగుతుందని, తాగునీటిలో క్లోరినేషన్ శాతాన్ని సరైన నిష్పత్తిలో ఉన్నాయో లేదో తనిఖీ చేసి,అవసరమైన చోట తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ సిబ్బందికి ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో తాగునీటి శుద్ధి ఎంతో కీలకమని, ఇందుకోసం మున్సిపల్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.ఈతనిఖీ కార్యక్రమం ప్రజలకు సురక్షి తమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ ఈ తిరుపతి, దీపక్,సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,ఎండి నిజాం,అశోక్, నరేష్,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వేములవాడ ఆర్టీసి బస్సు సౌకర్యం కోసం వినతి



మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మెట్‌పల్లి-వేములవాడ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు బిఆర్ఎస్ నాయకులు గురువారం పట్టణంలో వినతిపత్రం అందజేశారు.మెటుపల్లి నుండి వెల్లుల్ల ,జగ్గాసాగర్,ఆత్మకూరు, ఊటుపల్లి , భూషణ్ రావు పేట , చింతకుంట మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈబస్సు ప్రారంభించడం వల్ల వేములవాడ దైవ దర్శనానికి భక్తులకు సౌకర్యవంతంగా, సాధ్యమైనంత ఎక్కువ పల్లెటూరి గ్రామాలను కలుపుతూ ప్రారంభించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్ గౌడ్ ,పీసు తిరుపతి రెడ్డి ,డాకురి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

దేశవ్యాప్తంగా ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మె ను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమ పిలుపునిచ్చారు . ఈనెల 9న జరిగే సమ్మె కరపత్రాలను బుక్కును సిఐటి కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రామ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ కట్టు బానిసలు చేసే విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు . కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తుందన్నారుఈ నాలుగు లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా , సమ్మె చేసే హక్కు లేకుండా , పనిగంటల పెంపు , కార్మికులకు భద్రత లేకుండా పోతుందన్నారు . కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక



విధానాలను ప్రతిఘటిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాలలో పని చేస్తున్న సంఘటిత , అసంఘటిత రంగాల కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ గుర్రం అశోక్ , అన్నల్దాస్ గణేష్ , సూరం పద్మ , జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్ చంద్ర , గీస బిక్షపతి , నక్క దేవదాస్ , దాసరి రూప , సావనపల్లి రాములు , కోలా శ్రీనివాస్ , జిందం కమలాకర్ , ఒగ్గు గణేష్ భారతి , చంద్రకళ , జయశీల , లత , ప్రభాకర్ , నర్సయ్య , పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## స్పై వేములల లక్ష్మన్ కు ఆటో యూనియన్ సభ్యుల సన్మానం

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల ఆటో య ూనియన్ సభ్యులు మండ˘లానికి నూతనంగా వచ్చిన ఎస్సై వేముల లక్ష్ మన్ కు శుభాకాంక్షలు తెలి యజేషి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఇట్టి సన్మాన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గొడుగు సంజీవ్, ఉపాధ్యక్షులు దొంతరవేణి లింబాద్రి, యూనియన్ సభ్యులు భూత శ్రీనివాస్,ఒగ్గు అనిల్, ఆత్మకూరి వినోద్,బండి శ్రీహరి, నర్సయ్య,మోహన్, లింబ,రవి,ప్రకాష్, గౌరీ ప్రవీణ్,బాబు తదితరులు ఉన్నారు,జీవనోపాధి కొరకు సమాజంలో ఆటో నడుపుకుంటు జీవనం సాగిస్తున్న ఆటో యూనియన్ సభ్యులకు తమ సహాయ సహకారలు ఉండాలని అలాగే పోలీస్ శాఖ వారికి అవసర మైనప్పుడు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తాము భాగస్వాములం అవుతామని ఆటో యూనియన్ సభ్యులు అన్నారు

## బస్ సౌకర్యం కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించాలి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

వీర్నపల్లి మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ వీర్నపల్లి పాఠశాలకు ఆర్ టి సి అధికారులు సిబ్బంది పాఠశాల సమయానికి అనుకూలంగా నడపకపోవడంతో ఉమ్మడి ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలలా నుండి వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని,ఈ విద్యా సంవత్సరాలో నూతనంగా పాఠశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు కూడా నమయానికి బస్సు సౌకర్యం లేక రాలేక పోతున్నారని పాఠశాల యాజమాన్యం ఆవేదన చెందుతున్నారు పాఠశాలకు దాదాపు 500 మంది విద్యార్థిని విద్యార్థులు 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరాం చదువుతున్నారని వీరు ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలాల గ్రామాల నుండి బస్ లో రాకపోకలు సాగిస్తున్నారని వీరు పాఠశాలకు సమయనుకూలంగా చేరి, పాఠశాల ముగిశాఖ సాయంత్రం వారు తమ ఇండ్లకు సమయానికి చేరుకునేలా ఆర్ టి సి అధికారులు 2 రెండు ప్రతేక బస్సులు నడపాలని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కోరుతున్నారు ప్రతి రోజు విద్యార్థుల పాఠశాల ఉదయం 8:45 నుండి సాయంత్రం 4:15 నిముషాలకు ముగుస్తుందని కావున ఆర్ టి సి అధికారులు విద్యార్థుల శ్రేయస్సును కోరి విద్యార్థుల పాఠశాల సమయానికి అనుకూలంగా పదిర, గొల్లపల్లి, రాజన్నపేట, ఆల్మస్పూర్, కంచర్ల గ్రామాల మీదుగా వన్పల్లి వరకు వెళ్లే బస్,మద్దిమల్ల బస్ కూడా వీర్నపల్లిలో ఉదయం 8:45 నిముషాలకు ఉండేలాగా సాయంత్రం పాఠశాల 4:15 ని ముగుస్తుంది 4: 30 నిముషాలకు వీర్నపల్లిలో విద్యార్థులు తమ ఇండ్ల కు చేరుకొనే విదంగా విద్యార్థులకు బస్ సౌకర్యం ఉండాలి కాబట్టి పైన పేర్కొన్న సమయాల్లో బస్ నడపాలని వీర్నపల్లి మోడల్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు, ఎన్నోమార్లు ఆర్ టి సి అధికారులకు వినతిపత్రం ఇచ్చిన ప్రయోజనం లేదని రెండు రోజులు సమయానికి బస్ నడిపి తిరిగి విద్యార్థుల పాఠశాల సమయానికి బస్ సౌకర్యం ఉండదని విద్యార్థులు అంటున్నారు బస్ లో విద్యార్థులను ఆర్ టి సి సిబ్బంది ఇష్టా రాజ్యాంగ మాట్లాడుతారని అంటున్నారు ఇప్పటికైనా ఆర్ టి సి అధికారులు మోడల్ స్కూల్ విద్యార్థుల పాఠశాల సమయానికి బస్ సౌకర్యం కల్పించి తమ భవిష్యత్తుకు తోడ్పాడాలని విద్యార్థులు కోరుతున్నారు

## స్వర్ణ గిరి స్పెషల్ టూర్ ప్యాకేజీ బస్సును ప్రారంభించిన సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల డిపో నుండి స్పెషల్ టూర్ ప్యాకేజీ లో స్వర్ణ గిరి యాదగిరిగుట్ట కు మూడవ బస్సును డిపో మేనేజర్ ఏ ప్రకాష్ రావు ప్రారంభించారు . సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ భక్తులందరి కోసం తీర్థయాత్రల ప్రత్యేక టూర్ ప్యాకేజీలను ప్రారంభిస్తుందన్నారు . సిరిసిల్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్జిలాల్. బాపురెడ్డి, రామ్ రెడ్డి నాయక్. ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ క్రైం స్మార్ట్ ఫోన్ వినియోగం మైనార్ల డ్రైవింగ్ పై అవగాహన

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

మండలానికి నూతన ఎస్సైగా వచ్చిన వేముల లక్ష్ మన్ గురువారం రోజు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు అనంతరం మండలానికి చెందిన యువకులు పెద్ద మనుష్యులకు సైబార్ క్రైం,ఇండ్లలో యువకులు చిన్న పిల్లలు స్మార్ట్ ఫోన్ వినియోగం మైనార్లు వాహనాలు నడపటం అనే అంశం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది మైనార్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణం కావద్దని ఇట్టి విషయమై తల్లితండ్రులు పూర్తి బాధ్యత వహించాలని, వాట్సాప్,ఇంస్టాగ్రామ, సోషల్ మీడియా గ్రూప్ లలో, గ్రామాల్లో యువత ఉపయోగించే గ్రూప్ లలో అనుమానస్పద సందేశాలు, మెసేజ్ లు వస్తే వాటిని ఓపెన్ చెయ్యకూడదని, ఓపెన్ చెయ్యడం ద్వారా మన ఫోన్లలో ఉండే సమాచారం గుర్తు తెలియని వ్యక్తులకు తెలుస్తుందని అన్నారు,మన



వ్యక్తిగత సమాచారం స్మార్ట్ ఫొన్ల ద్వారా మనమే అనుమానితులకు ఇచ్చి ఇబ్బందులు పడవద్దని అన్నారు, చిన్న పిల్లలు స్మార్ట్ ఫోన్ చూడటం వాళ్ళ వారి మేదోశక్తి దెబ్బతింటుందని అన్నారు, ఫొన్లలో వచ్చే అస్లీల దృశ్యాలు చూసి చెడుఅలవాట్లకు బానిసలుగా మారుతారని వీటిపై తల్లితండ్రులు ప్రత్యేక శ్రేద్దపెట్టాలని అన్నారు కార్యక్రమంలో భగవంతం, దేవనందం, జంగం అంజయ్య,నీలం ప్రదీప్, నీలం రాజేష్, కుమ్మరి నారాయణ, గోపాల్, చంద్రయ్య, దేవరాజు, గోపాల్, మల్యాల అశోక్,గంగాధరి నాంపెల్లి, మల్లారపు భగవంతం, పోలీస్ సిబ్బంది ఉన్నారు

## ఆదర్శ మహిళా సమాఖ్యకు జాతీయ అవార్డు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



స్వయం సహాయక సంఘాలకు విశిష్ట సేవలందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ఆదర్శ మహిళా సమాఖ్యకు జాతీయ అవార్డు లభించినట్లు ఎపి ఎం వాణి పేర్కొన్నారు.ఆమె మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్టు 15వ తేదీన ఢిల్లీలో నిర్వహించనున్న అవార్డుల ప్రధాన ఉత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానం అందినట్లు జిల్లా స్థాయి అధికారులు పేర్కొన్నారన్నారు. జిల్లాలోని మండల సమాఖ్య జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక అవడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటలోని ఆదర్శ మండల సమాఖ్య ఎస్ హెచ్ జి స్వయం సహాయక సభ్యులకు సేవలందిస్తోందని పేర్కొన్నారు. ఈ మండల సమాఖ్య పరిధిలో 46 వి ఓ లు ఉండగా 1103 స్వయం సహాయక సంఘాలు 11వేలకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారన్నారు. అవార్డుకు ఎంపికైనందుకు సంతోషంగా ఉందన్నారు.కార్యాలయ ఉద్యోగులు చేసిన కృషి ఫలితమే అవార్డుకు ఎంపిక అన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలంలోని గాలిపెల్లి గ్రామానికి చెందిన దండి శ్రీనివాస్(40) పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు.మృతునికి గతంలో పెల్లి అయి విడాకులు కాగా గత 13 సంవత్సరాలుగా చీర్ల వంచ గ్రామంలో తన అక్క వద్ద ఉంటున్నట్లు పేర్కొన్నారు. కళ్ళు సరిగ్గా కనిపించక పోగా మరియు ఒంటరితనంతో ఏ పని చేయకుండా ఉంటున్నాడని తెలిపారు.గత రెండు రోజుల క్రితం తన సొంత గ్రామం గాలిపెల్లికి తన అన్న దండి ఎల్లయ్య వద్దకు వచ్చినట్లు తెలిపారు. జీవితం మీద విరక్తి చెంది బుధవారం అర్ధ రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడి మరణించినట్లు అన్న ఎల్లయ్య తెలిపారు.ఎల్లయ్య ఫిర్యాదు మేరకు ఎస్ ఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే

*అడ్డగూడూరు, జూలై 03 ప్రభాత వార్త:*

మండల పరిధిలోని డి.రేపాక గ్రామానికి చెందిన చిప్పలపెల్లి ముత్తయ్య మరణించిన విషయం తెలుసున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారం ముత్తయ్య దశదినకర్మ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు.

## సీసీ కెమెరాలు పై అవగాహన

*గంభీరావుపేట,ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో గురువారం రాత్రి సీసీ కెమెరాలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. కమ్యూనిటీ పోలీస్ ప్రోగ్రాం లో భాగంగా ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో జరిగే దొంగతనాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మూడ నమ్మకాలు, మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలని ఎవరైన మత్తు పదార్థాలు వాడిన విక్రయించిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్ లతోపాటు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కాలానుగుణ వ్యాధులపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వల్నరబుల్ పాపులేషన్ గుర్తించి అందరిని టిబి స్క్రీనింగ్ చేసి పాజిటివ్ గా నిర్ధారణ కావడంతో టిబి చికిత్స అందించవలెను. గ్రామ మరియు పట్టణంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్, ఆదేశించారు. గురు వారం స్థానిక ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన కీటక జనిత మరియు సీజనల్ వ్యాధులపై, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది.గత సంవత్సరం సమర్ధవంతంగా, సమన్వయంతో పనిచేసి డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులను ఎదుర్కొనడంలో సఫలీకృత మయ్యామని తెలిపారు. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటు గా ప్రతిరోజు డ్రై డే పాటించాలని, కేవలం జ్వరాలనే కాకుండా ఇంటి పరిసరాలలో నీటి నిలువలు ఏమైనా ఉన్నచో, వెంటనే తొలగించాలనీ ప్రజలకు అవగాహన కలిగించలని తెలిపారు . వారానికి ఒకసారి సర్వే ఫలితాలను క్రోడీకరించి, తీసుకోవలసిన చర్యల గురించి నివేదికలు తయారు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, వరదల వల్ల ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి, చేపట్టాల్సిన చర్యలు, ఈ .డి. డి. సమీపంలో ఉన్న గర్భిణులను గుర్తించి సురక్షి త ప్రాంతాలకు చేర్చి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామ సెక్రెటరీలు మున్సిపల్ కమిషనర్ ఫాగింగ్ మిషన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని, ఏమైన రిపేర్ ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు. వాటర్ లీకేజెస్ గుర్తించడం, వాటిని సరిచేయడం, వరదల సమయంలో ఏవైనా ప్రాంతాలు ముంపు గురైనట్టేది వారిని తరలించడానికి అనుకూలమైన సురక్షి త ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని, హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటినుండి ప్రతి సమావేశంలో అధికారులందరూ సీజనల్ వ్యాధులు, డెంగు నివారణ చర్ల గురించి మాట్లాడుచూ, ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. హాస్టల్స్ మరియు పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రత గురించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 296 ఫాగింగ్ మిషన్స్ , 336 హ్యాండ్ పంపులు ఉన్నాయని, అదే మాదిరిగా ఇప్పటివరకు 31 వేల ఆయిల్ బాల్స్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని గ్రామాలు పట్టణాలు వాటర్ ట్యాంక్స్ శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. నీటి నిల్వల్లో పిచికారి చేయడానికి టీమోపాస్, ఫాగింగ్ చేయడానికి మలాథియాన్, అన్ని గ్రామపంచాయతీలు అందించడం జరిగిందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆఫీసులు, సంఘ భవనాలు, మరియు పబ్లిక్ ప్రదేశాలలో నీటిని నీలువలను తొలగించేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసామని తెలిపారు. అన్ని మండలాలలో వివిధ శాఖలతో సమన్వ్బయ తో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి , వైద్యాధికారులు, ఏ ఎం ఓ సత్యనారాయణ, డిపిఓ రవీందర్, ఆరోగ్య విద్య బోధకులు భూమేశ్వర్ , తరాల శంకర్,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పరోపకారి ఈ జడల కుటుంబం..

### శ్రీ సాయిరాం అశ్రమానికి లక్ష 50వేల పేపర్ ప్లేట్స్ మిషన్ బహుకరణ..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



అధ్యాత్మిక కార్యాక్రమాలతో పాటు.. మానవసేవయే.. మాదవసేవగా భావించి, తోటి వారికి వారికి తోచిన సహకారం అందించడం ఆశించిన వారికి లేదనకుండ చేయుతనవ్వడం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబాలకే ఈ ఘనత దక్కుతుంది. అందులో భాగంగానే జమ్మికుంట పట్టణంలోని శ్రీ సాయిరాం అనాథ ఆశ్రమంలోని గురువారం జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి జడల భాస్కర్‌రావు ఆయన సొదరుడు జడల రవీకుమార్, ఆయన భార్య శ్రీలేఖ సహకారంతో లక్ష 50వేల రూపాయల విలువ చేసే పేపర్ ప్లేట్స్ తయారి మిషన్‌ను ఆశ్రమానికి బహుకరించారు. పట్టణంలోని మారుతినగర్‌లో సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలకు ఈ సహకారం అందించారు. అనంతరం జడల సందీప్‌కుమార్ ఆయన సతీమణి శ్రీజల చేతుల మీదుగా శృతి ఒకేషనల్ కళాశాలను పూజ కార్యక్రమాలు నిర్వహించి, ప్రారంభించారు. ఈ ఆశ్రమంలో నివసిస్తున్న విద్యార్థులకు ఈ పేపర్ తయారీ మిషన్ ఒక ఒకేషనల్ సెంటర్‌గా ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా జడల భాస్కర్‌రావు మాట్లాడుతూ ఈ ఆశ్రమానికి రావడం ఇక్కడ ఉన్న పలు రకాల విద్యార్థులను చూడడం వారితో ఒక పూట గడపడం తమకేంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఇలాంటి ఆశ్రమానికి ఇంక ఏ అవసరమైన తమవంతుగా అందిస్తామని జడల భాస్కర్‌రావు ఆశ్రమ నిర్వాహకులకు భరోసా ఇచ్చారు. దివ్యాంగ విద్యార్థులకు మనము ఎంత చేసిన తక్కువేనన్నారు. ఇలాంటి ఆశ్రమాలలో మనస్సున మహారాజులు ఎవరైన ముందుకు వచ్చి వారి కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకలు, వివాహ వార్షికోత్సవాలు స్వచ్ఛందంగా జరుపుకోవాలని భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. ఆశ్రమ నిర్వాహకులు సూత్రపు బుచ్చిరాములు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంతో పాటు ఇతర ప్రాంతాల నుండి దాతల సహకారంతో అందులో పట్టణంలోని ఆర్యవైశ్య కుటుంబాల సహకారంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఆశ్రమానికి ముందుకు వచ్చి పేపర్ ప్లేట్స్ మిషన్ బహుకరించిన జడల భాస్కర్‌రావు కుటుంబానికి బుచ్చిరాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ నాయకులు మహమూద్ పాషా, శాంతాకుమారి, పొనగంటి మల్లయ్య, జడల జగదీశ్వర్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన న్యూ మిలీనియం స్కూల్ విద్యార్థి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం హై స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న మేకప్ సరయు నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిందని న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. న్యూ మిలీనియం హైస్కూల్ లో 7వ తరగతి చదువుతున్న సరయు రాష్ట్రస్థాయి హిందూ ప్రచార వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో నిర్వహించిన నృత్య పోటీలలో తన సత్తాను చాటి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మొదటి స్థాయిలో బహుమతి సాధించడం అభినందనీయమని వారు ఆన్నారు. తనకు చిన్నప్పటినుండి అలనాటి ప్రాచీన కల ఆయినటువంటి కూచిపూడి నాట్యాన్ని పట్టణంలోని జోషిక నాట్య కళాక్షేత్రం గురువు బాధెల స్వప్న వద్ద నేర్చుకొని రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనబరిచి కన్న తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావడం శుభ సూచకమని, భవిష్యత్తులో ఆ బాలిక మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆమెలోని కళా నైపుణ్యాన్ని గుర్తించి ఆమెను ప్రోత్స హిస్తున్న తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి. విశ్వనాథరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాం

### –సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



నిరుపేద కుటుంబాలకు కష్టసమయాలలో అండగా ఉండాలన్న సంకల్పంతో, బాధ్యతతో సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యానికి గురై ఆర్థికంగా చితికిపోయిన 29 కుటుంబాలకు గురువారం హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి 8లక్షల 35వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఆపదలో సమయంలో అండగా నిలుస్తామని కౌశిక్‌రెడ్డి పున:రుద్ఘటించారు. ప్రభుత్వం నుండి ప్రజలకు అందవల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో అర్హులందరికి అందేవిధంగా తమ వంతుగా ఎప్పుడు ప్రజల పక్షాన పొరాడుతామని కౌశిక్‌రెడ్డి అన్నారు. అనంతరం హుజురాబాద్ పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలను ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రాష్ట్ర మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందె రాదిక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ముత్యం రాజు, యాదగిరి, కుమార్, కొండ్ర రమేష్, అనిల్, పుర్ణచందర్, కుమారస్వామి, తాళ్లపెల్లి శ్రీనివాస్, యండి శ్రీనివాస్, రమ, కిషన్, ప్రతాప్, కిషన్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -- డిప్యూటి డిఎం హెచ్‌ఓ డాక్టర్ చందు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:




వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంద్రపల్లి గ్రామంలో గల సాంఘిక, సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ చందు డిప్యూటి డిఎంహెచ్ఓ హుజురాబాద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 21 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ చందు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించారు. చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్థాలు తీసుకోవాలని అన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్తహీనత రాకుండా ఉంటుందని అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేపించుకోవాలని బాలికలకు సూచించారు. అలాగే వసతి గృహంలోని వంట గదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ ఝాన్సీ, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిరా, సూపర్ వైజర్ కుసుమ కుమారి, పంచాయతి సెక్రెటరి రాము, ఏఎన్ఎం మనీ, ఆశా కార్యకర్తలు సంపూర్ణ, దీపిక, పుష్పలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలి

⊙ కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ప్రకృతి వైపరీత్యాలు,ప్రమాదాలు, దుర్ఘటన సమయంలో ప్రజలను రక్షి ంచేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవిన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వ ర్యంలో జిల్లాలోని 120 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్. సి. సి వాలంటీర్లకు 12 రోజులపాటు ఇవ్వనున్న ఆపదమిత్ర శిక్షణను గురువారం బీసీ స్టడీ సర్కిల్లో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదం జరిగే అవకాశాలను ముందుగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం చాలా ముఖ్యమని అన్నారు. ప్రమాదాలు ఎదుర్కునేందుకు మొదటిదఫాలో గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు.



రెండవ దఫాలో డిగ్రీ కళాశాల స్థాయి, ఎన్. సి. సి విద్యార్థులకు శిక్షణ ఇస్తు న్నామని తెలిపారు.ఆపదమిత్ర శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ, సైబర్ తదితర అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమా దాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణను ఇవ్వనున్నామని అన్నారు.ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదమిత్ర శిక్షణ తీసుకున్న వారు ప్రమాదాల నివారణకు ముందుంటారని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షి ంచుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.

# ఓగులాపూర్ గ్రామ శ్రీమంతుడు....

⊙ గ్రామం మీద ప్రేమతో బస్ షెల్టర్ నిర్మాణం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

గ్రామం మీద ఉన్న ప్రేమతో స్వంత ఖర్చు మూడు లక్షల రూపాయలతో బస్ షెల్టర్ నిర్మాణం చేసి గిఫ్ట్ గా ఇచ్చిన కళ్లెం శ్రీనివాస్ రెడ్డిని చిగురుమామిడి మండలం ఒగులాపూర్ గ్రామస్తులు అభినందిస్తున్నారు. అమెరికాలో స్థిరపడిన శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి స్వర్గీయ కళ్లెం బాపురెడ్డి స్మారకార్థం ఈ బస్ షెల్టర్ కేవలం మూడు నెలల కాలంలో మూడు లక్షలు వెచ్చించి నిర్మాణం పూర్తి చేసి బుధవారం రోజున గ్రామస్తులతో కలిసి ప్రారంభోత్సవం చేసి అనంతరం గ్రామస్థులకు గిఫ్ట్ గా ఇచ్చి తిరిగి అమెరికా వెళ్లిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇట్టి బస్ షెల్టర్ నిర్మాణం నిమిత్తం భూదాత ఇందుర్తి గ్రామస్తులు రాజారామ్ పంతులు అని తెలిసింది. ఆర్ అండ్ బీ, గ్రామ పంచాయతీ పర్మిషన్ అనంతరమే నిర్మాణం పూర్తి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గతం లో ఇదే గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు మంచి నీటి వసతి కోసం వాటర్ ట్యాంక్, విత్ ట్యాప్స్ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయించినట్లు, త్వరలో మినరల్ వాటర్



విద్యార్థులకు అందించడం కోసం ఆర్ వో ప్యూరిఫైర్ వాటర్ ప్లాంట్ కూడా అందజేయడం జరుగుతుందని ఒగులాపూర్ గ్రామ శ్రీమంతుడు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి ప్రభాత వార్త తో అంటున్నారు. బస్ షెల్టర్ నిర్మాణం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల సన్నాహక సమావేశం

-భారీగా తరలి రావాలని పార్టీ శ్రేణులకు

ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు

మానకొండూర్,ప్రభాతవార్త:

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నేడు( శుక్రవారం) కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల సన్నాహక సమావేశానికి కరీంనగర్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సమావేశాన్ని విజయ వంతం చేయాలని డిసిసి అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ సన్నహక సమావేశానికి భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా రానున్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్న ప్రతి పల్లె నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు వాహనాలలో ఉదయం 10 గంటల వరకు బెజ్జంకి ఎక్స్ రోడ్ వద్దకు చేరుకునేలా సమయపాలన పాటిస్తూ తరలిరావాలన్నారు. ఆయా గ్రామాల మండల అధ్యక్షులు వాహనాలను ఏర్పాటు చేసుకొని కార్యకర్తలను అధిక సంఖ్యలో తరలించాలని, ప్రతి వాహనానికి స్టిక్కర్ వేసుకొని రావాలని సూచించారు. బెజ్జంకి ఎక్స్ రోడ్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి, బయలు దేరనున్నట్లు తెలిపారు. ప్రతి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, మండల నాయకులు తప్పనిసరిగా తరలిరావాలని పార్టీ శ్రేణులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త:




చిగురు మామిడి మండలం ముల్కనూరు మోడల్ స్కూల్ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాన్సియస్ నెస్ క్లబ్స్ ఆధ్వర్యంలో గురువారం రోజున మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సమాజంపై మాదకద్రవ్యాల దుష్ప్రభావం వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను గూర్చి ఎక్సైజ్ సీఐ భారతి విద్యార్థుల కు వివరించారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

# కరీంనగర్ వార్త

## అమ్మాయిలు ఆత్మరక్షణకు టెక్నిక్స్ నేర్చుకోవాలి

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



నేటి ఆధునిక యుగంలో అమ్మాయిలు,మహిళలు తమ ఆత్మ రక్షణ కోసం తామే సిద్ధంగా ఉండాలని, సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకొని ధైర్యంగా పురుషాధిక్య సమాజంలో ముందుకు సాగాలని విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి, ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ రవీందర్ రెడ్డిలు అన్నారు. గురువారం కరీంనగర్ డాక్టర్ స్ట్రీట్ సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఆల్ఫోర్స్ మహిళా కళాశాల లియో విద్యార్థినిలు నిర్వహించిన సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ కార్యశాల"ను ప్రారంభించారు..ఆపదలో ఉన్నపుడు ఎవరో వచ్చి కాపాడతారని ఎదురు చూడకుండా తామే దాడి చేయతలపెట్టిన ఎదుటి వ్యక్తిని ఎదిరించి తమను తామే కాపాడుకునేందుకే విధంగా కొన్ని ఆత్మమ రక్షణ ప్రతి చర్యలను నేర్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యశాలలో లియో యువతులు కనక్ ముందడా, సాత్వికా, నాగలక్ష్మి ౹లతో పాటు ఇతర లియో క్లబ్ సభ్యులు పాల్గొని స్వయంగా చేసి చూపించిన ఆత్మరక్షణ టెక్నిక్స్ ను, పాఠశాల బాలికలు తిరిగి చేసి చూపించారు. పాఠశాల హెచ్ఎం కృష్ణ గోపాల్ మాట్లాడుతూ చక్కటి ఆత్మరక్షణ టెక్నిక్స్ నేర్పిన విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా కార్యదర్శి డా ఎస్ మనోహరాచారి, సభ్యుడు పి సురేందర్ లతో పాటు పాఠశాల ఉపాధ్యా యులు,100మంది బాలికలు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నియమకం పట్ల హర్షం

మానకొండూర్,ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచందర్ రావు ఏకగ్రీవ ఎన్నిక పట్ల మానకొండూరు మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రామచందర్ రావు బిజెపి యువమోర్చ రాష్ట్రకార్యదర్శి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ, హైదరాబాద్ నగర అధ్యక్షుడు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యునిగా పార్టీ కోసం గత కొన్ని ఏళ్ల గా పని చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్సీగా పనిచేశారు. పార్టీ కోసం పనిచేసిన రామచందర్ రావు సేవలను పార్టీ గుర్తించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ని చేయడం సంతోషకరమైన విషయమ న్నారు. రామచంద్ర రావు నియామకంతో పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్తేజం కలిగిందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం , తెలంగాణ రాష్ట్రంలో అధికారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కందిరాజి రెడ్డి పిలుపునిచ్చారు.

## ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేం ద్రంలో గురువారం రైతు వేది కలో బి ఎల్ ఓ, సూపర్వైజర్ లకు ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణపై బిఎల్వో లకు సూచిం చారు. ఓటర్ నమోదులో ఎలాంటి సమస్యలు ఉన్న మండల ప్రజలు పరిష్కరించుకోవాలని తెలి పారు. నూతన ఓటర్ నమోదు చేపట్టాలని బిఎల్ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు ప్రీతి, రాములు, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహంలో హాస్టల్ సౌకర్యం

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*



ఇంటర్ చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి విద్యార్థులకు హుజురాబాద్ ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహంలో హాస్టల్ సౌకర్యం కలదని, అర్హులైన ఇంటర్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ లోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహాలో 170 సీట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ ఖాళీలలో ఎస్సీ విద్యార్థులకు 138 సీట్లు, ఎస్టీ విద్యార్థులకు 9 సీట్లు, బిసి విద్యార్థులకు 20 సీట్లు, ఓసి విద్యార్థులకు 3 సీట్లు కేటాయిస్తామని అన్నారు. అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన వసతి సౌకర్యాలతో కూడిన విద్యను పొందాలని ఆయన కోరారు. విద్యార్థులకు అత్యాధునిక సౌకర్యాలు ఈ వసతి గృహం విద్యార్థులకు కల్పించడం జరిగిందన్నారు. ఆశ్రయం కల్పించడమే కాకుండా వారి చదువుకు, వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే అనేక సౌకర్యాలను అందిస్తోందని తెలిపారు. హాస్టల్ లో గీజర్ సౌకర్యం అందుబాటులో ఉండటంతో పాటు విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేడి నీటిని పొందవచ్చునని, పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారానికి ఆరు కోడిగుడ్లు, ఆరు అరటిపండ్లను అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు వారానికి రెండుసార్లు చికెన్, నెలకు రెండుసార్లు మటన్ అందిస్తున్నామని అన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలుగా లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉంచబడ్డాయని అన్నారు. విద్యార్థుల వ్యక్తిగత ఖర్చుల కోసం నెలకు రూ. 500 పాకెట్ మనీని నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లలోకి జమచేసే సౌకర్యం ఉండటం విశేషం అన్నారు. ఆసక్తి కలిగిన వారు 9603880421 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

# కమర్షియల్ ట్యాక్స్ అధికారుల విస్తృత తనిఖీలు

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*



హుజురాబాద్ పట్టణంలోని పలు షాపుల్లో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలోని ఇందిరా మార్గ్ గల రాందేవ్ హోల్ సేల్ షాప్ లో వారు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాప్ లో ఉన్న స్టాకు రిజిస్టర్ లో ఉన్న స్టాకు తేడా ఉందో లేదో పరిశీలించారు. షాపుపై వచ్చిన ఫిర్యాదు మేరకు వారు తనిఖీలు నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నారని తెలిపారు. ఈ తనిఖీల్లో సిటివో కవిత, ఏసిటివో లు శంకర్, ఎమ్ఏ భారీ, జూనియర్ సహాయకులు సునీత, కృష్ణవేణి, కార్యాలయ సిబ్బంది లౌద్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మండలంలో ఉచిత శిక్షణ, ఉపాధి మేళ

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల ఎంపిడివో కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం కింద ఉచిత శిక్షణ, ఉపాధి మేళ నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమం ఈనెల 5న శనివారం రోజున ఉదయం 10 గంటలకు కమలాపూర్ మండల్ ఎంపిడివో ఆఫీసులో జరుగుతుందనీ ప్రాజెక్టు మేనేజర్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల పేద నిరుద్యోగ యువతి, యువకులకు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, లాజిస్టిక్స్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. శిక్షణ అనంతరం ప్రముఖ కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని, ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి ఉచిత భోజనం, వసతి, యూనిఫారమ్స్, స్కాలర్‌షిప్, కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్ అందించబడుతుందని అన్నారు. అదనంగా నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వంచే ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ సర్టిఫికెట్ కూడా ఇవ్వబడుతుందని, ఈ అవకాశాన్ని కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవచ్చని, పూర్తి వివరాల కోసం 9959915182 ని సంప్రదించగలరని తెలిపారు.

# ఫిట్ నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

-- ఏఐఎస్ఎఫ్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ప్రైవేట్ పాఠశాలల, కళాశాల బస్సులను తనిఖీలు చేసి ఫిట్ నెస్ లేని బస్సు లను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు హుజురాబాద్ ఎంవిఐ కంచె వేణుకి గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంమైన నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీలు చేయాలని, అలాగే ప్రతి బస్సుకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం ఉండాలని అన్నారు. కొన్ని వాహనాలు ఫిట్ నెస్ లేకుండా తిరుగుతున్నాయని, వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, అలాగే బస్సుల పత్రాలను, డ్రైవర్ సామర్థ్యాలను, డ్రైవర్ లైసెన్స్ లను పరిశీలించాలని, నిబంధనలు పాటించని, ఫిట్ నెస్ సర్టిఫికెట్స్ లేనటువంటి ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోని బస్సులను సీజ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గణేష్, రాజేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

-- ఎంపిడివో బాబు



**కమలాపూర్, ప్రభాత వార్త:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం చేయకుండా మెరుగైన వైద్యం అందించాలని మండల అభివృద్ధి అధికారి గుండె బాబు తెలిపారు. కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపిడివో ఆకస్మికంగా సందర్శించి వైద్యుల పనితీరును ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నరేష్ డాక్టర్ నాగరాజులను అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో భాగంగా ఎంపిడివో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో రక్త, మూత్ర పరీక్షలతో పాటు ఈసీజీ, ఎక్స్‌రే అన్ని రకాల పరీక్షలు నిర్వహించడానికి నాణ్యమైన పరికరాలు వైద్యులు అందుబాటులో ఉన్నారని అన్నారు. అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాకాలం కారణంగా అనేక రకాల జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజల అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ అందుబాటులో ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి నే ఎక్కువ మంది సద్వినియోగం చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, ఆసుపత్రి వైద్యులతో పాటు ల్యాబ్ టెక్నీషియన్ చందు, సిబ్బంది పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో యుఎల్ఎల్ఎస్ మొబైల్ అప్లికేషన్ శిక్షణా కార్యక్రమం

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండల అభివృద్ధి కార్యాలయంలో యుఎల్ఎల్ఎస్ (అండర్‌స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటి) శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం గురువారం మండల అభివృద్ధి అధికారి జి. బాబు, ఐకెపి ఏపీఎం నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని విలేజ్ ఆర్గనైజర్లు, టీచర్లకు యుఎల్ఎల్ఎస్ మొబైల్ అప్లికేషన్ ను ఉపయోగించి వాలంటరీ టీచర్లు, లర్నర్సు ను ఎలా పొందుపరచాలనే అంశాలపై సువిశదంగా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వయోజన విద్యలో భాగంగా జాతీయ కార్యక్రమం అయిన యుఎల్ఎల్ఎస్ కార్యక్రమంలో ఇప్పటి వరకు విలేజ్ ఆర్గనైజర్లు చే గుర్తించబడిన వాలంటీర్ టీచర్లు, లర్నర్స్, మొబైల్ అప్లికేషన్ లో ఏ విధంగా పొందుపరచాలి, మొబైల్ అప్లికేషన్ లో ఏ విధంగా పొందుపరచాలి అనే అంశాలు విలేజ్ ఆర్గనైజర్లకు, టీచర్లకు సువివరంగా కే. యాన్ సహాయంతో లైవ్ డెమో ఇచ్చి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్ర బాబు, సిఆర్పి సుభాష్‌లు వ్యవహరించారు.

హుజూరాబాద్ వార్త

# హైద్రాబాద్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయండి

కాంగ్రెస్ పార్టీ నేత రాజు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యం రక్షించే విధంగా మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలనే ఉద్దేశంతో శుక్రవారం హైద్రాబాద్‌లోని ఎల్బిస్టేడియంలో నిర్వహించే జై బాపు..జై భీమ్.. జై సంవిదాన్ సభకు అన్ని వర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు, అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన అన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడి చేస్తున్న దళిత బిసి వ్యతిరేక విధానాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఎండగట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో దళితులకు, బిసిలకు పెద్దపీట వేసే అన్నింటిలో వారికి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. కేంనద్ర మెడలు వంచి ఎస్సి వర్గీకరణ సాదించుకోవడం జరిగిందన్నారు. బిసి డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో పోటీ చేసే అభ్యర్థులకు 42శాతం రిజర్వేషన్ కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే ఆలోచన మేరకు నిర్వహించే ఈ సభకు మేధావి వర్గాలు, కార్మికులు, కర్షకులు, దళితులు, బిసి సామాజిక వర్గానికి చెందిన వారందరు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని రాజు కోరారు.

# విద్యార్థులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*




జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో బ్యాంకు అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని బ్యాంకు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు విద్యార్థులకు పిఎంజెజెబివై, పిఎంఎస్బివై, ఏపివై, పిఎంజెడివై ల పైన అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆన్‌లైన్ అప్ లోన్స్, బెట్టింగ్ వలలో పడి జీవితం ఇబ్బందిలో పడకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం ఆంజనేయులు, యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ డి. దొరస్వామి నాయక్, గ్రామ్ తరంగ్ ఏరియా మేనేజర్ కిరణ్, బిజినెస్ కరస్పాండెంట్ సమ్మెట అచ్యుత్, ఈర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



ఇల్లందకుంట మండల నూతన ఎస్ఐగా ఎం. క్రాంతి కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకై కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, మత్తు పదార్థాలు, జూదం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాబోవు కాలంలో స్థానిక సంస్థలు ఎన్నికల దృశ్యం గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మేదలాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, అత్యవసర సమయంలో 100 కి ఫోన్ చేయాలని, ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసువారికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పచ్చదనం పెంపుదలకు కన్హా ఆశ్రమంతో సింగరేణి అవగాహన ఒప్పందం

## ◆కేంద్ర బొగ్గు ,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ గనుల ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి, పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి యోగా, పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం) వారితో సింగరేణి సంస్థ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం హైదరాబాద్‌కు సమీపంలోని కన్హా శాంతి వనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందంపై సింగరేణి సంస్థ నుంచి సిఅండ్ఎండి ఎన్. బలరామ్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ నుంచి డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు. ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్‌తో కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సింగరేణి ప్రాంతంలో కన్హా ఆశ్రమం ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున మొక్కలను నాటడం, పెంచడంతోపాటు ఎకో పార్కులను నిర్మించడం, వర్షారణ్యాలు, హరిత కంచెల ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంపుల మీద, ఖాళీ ప్రదేశాలలో, బొగ్గు రవాణా బెల్టులకు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచనున్నారు. ప్రతీ ప్రదేశంలో నాటిన మొక్కలు 90శాతం పైబడి పాదుకొని వృక్షాలుగా పెరగడానికి కృషి చేస్తారు. ఈ కార్యక్రమాలలో సమీప గ్రామాల ప్రజలను కూడా భాగస్వాములను చేస్తూ, వారి అవసరాలకు, ఉపాధి కల్పనకు కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుంది. సింగరేణి సంస్థ ఇప్పటికే పెద్ద ఎత్తున



మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తుంది. 14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7 కోట్ల మొక్కలను నాటి వాటిని వనాలుగా పెంచుతోంది. కాగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరాం పేర్కొన్నారు. సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలో అవసరమైన చోట ఈ తరహా పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి కన్హా ఆశ్రమ సహకారాన్ని తీసుకోవడానికి ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుందని అన్నారు. కన్హా ఆశ్రమం వారు యోగా కార్యక్రమాలు, పర్యావరణహిత చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి మంచి పేరును సాధించారని, ఈ సంస్థతో కలిసి సింగరేణిలో పర్యావరణహిత, సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ సహాయ కార్యదర్శి సతీష్ చంద్ర దూబే, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర సింగ్ బ్రార్, సింగరేణి డైరెక్టర్ పా గౌతం పొట్రు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ నెంబర్ అలాట్‌మెంట్, క్లయిమ్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

## సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి సిఎంపిఎఫ్ నెంబర్ అలాట్ మెంట్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం బీ.వెంకటయ్య కోరారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సిఎంపిఎఫ్ ఆధ్వర్యంలో ప్రయాస్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నర్విహించారు. భవిష్యత నిధి, పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికై చర్యలను తీసుకోవడం జీరో పెండెన్సీ సాధించడం ముఖ్య లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథులుగా జిఎం బి.వెంకటయ్య, రామగుండం సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్లు హరి పచౌరీ, కె.గోవర్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరి పచౌరీ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా సిఎంపిఎఫ్‌ను త్వరితగతిన చెల్లించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. సిఎంపిఎఫ్ పెన్షన్ సంబంధించిన లావాదేవీలను సి కేర్స్ పోర్టల్ ద్వారా జరుగుతున్నాయని తెలిపారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సీఎంపిఎఫ్‌కు సంబంధించిన పెండిరగ్ పెన్షన్ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.



మధ్య దళారుల ప్రమేయం లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన సిఎంపిఎఫ్ సమస్యలపైన సి కేర్స్ పోర్టల్ ద్వారా పరిష్కరించే విధానాలను సిఎంపిఎఫ్ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, సంక్షేమాధికారి అజీజ్, అకౌంట్స్ అధికారి విశాల్ రెడ్డి, సిఎంపిఎఫ్ అధికారులు బి.కమలేష్ రావ్, బి.శ్రీనివాస్ రావ్, జి.అనిత, బి.వరప్రసాద్ తదితరులున్నారు.

# క్లిష్టమైన సర్జరీలు విజయవంతం వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లా ఆసుపత్రిలో క్లిష్టమైన సర్జరీలను వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది. 31 సంవత్సరాల మహిళ పోతుల స్రవంతి గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ లో స్టోన్స్ తో కడుపు నొప్పి, వాంతులు లాంటి సమస్యలతో బాధ పడుతుంది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రో స్కోపిక్ ద్వారా గ్లాడ్ బ్లాడర్ సర్జరీ లు నిర్వహిస్తున్నారని తెలుసుకొని, మూడు రోజుల క్రితం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ సంప్రదించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకొని, గురువారం విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ చేయడం జరిగింది. ఇలాంటి కార్పొరేట్ సర్జరీ లు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం వల్ల పెద్దపల్లిలోని పేద ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉందని పేషెంట్ బంధువులు సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా పెద్దపల్లిలో ఉండే 36 సంవత్సరాల గడ్డం కవిత గర్భ సంచిలో గడ్డలతో తీవ్ర రక్త స్రావంతో గత కొంత కాలంగా బాధ పడుతున్నది. ఈ పేషెంట్ డాక్టర్ అనసూయ, డాక్టర్ శ్రీధర్ లను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సదరు పేషెంట్‌ను అడ్మిట్ చేసుకొని స్కానింగ్, 2 డి ఎకో, రక్త పరీక్షలు చేశారు. సదరు మహిళకు గతంలో మూడు పెద్ద ఆపరేషన్‌లు జరిగాయి. ఇలాంటి పేషెంట్‌కు 4వ ఆపరేషన్ చేసినప్పుడు పేగులు, ముత్రాశయం గర్భ సంచికి అత్తుకొని ఉండడం వలన ఈ నాలుగో ఆపరేషన్ సంక్లిష్టంగా ఉంటుంది. ఈ పేషెంట్ కు డాక్టర్ అనసూయ, డాక్టర్ స్వాతి, డాక్టర్ శ్రీధర్ వైద్యం బృందం ఈ సర్జరీని విజయ వంతంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా వైద్య బృందంను కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినం దించారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న నవ జాత శిశు కేంద్రంలో పది మంది నవ జాత శిశువులు చికిత్స పొందుతున్నారు. దీనిలో ఒక శిశువుకు సి పాప్ ద్వారా కృత్రిమ శ్వాస అందించడం కూడా జరుగుతుంది. ఇలాంటి అన్ని రకాల వైద్య సేవలు పెద్దపల్లి జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల లయన్స్ విజన్ సెంటర్ సవేరా ఆప్టికల్స్‌లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో కార్యదర్శి, అఫ్తాల్మిక్ ఆఫీసర్ లయన్ అబ్దుల్ వాసే సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరంను గురువారం నిర్వహించారు. అత్యాధునిక పరికరాలతో ప్రతి గురువారం ఉచిత కంటి వైద్య శిబిరంను విజయవంతంగా నిర్వహిస్తున్నామని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పెద్దపల్లి వార్త

## బిజేపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



జులై9న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులతోపాటు కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసి కేంద్రంలోని బిజేపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె ఓసిపి 5లో జరిగిన ద్వార సమావేశంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, సదానందం, మెండె శ్రీనివాస్, వడ్డెపెల్లి శంకర్, కట్ట విశ్వనాథంలు మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యానికి ముందే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి వేస్తోందని నాయకులు మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం మాదన మహేష్, బోగ సతీష్ బాబు, గుర్రం ప్రభుదాస్, గండి ప్రసాద్, చంద తిరుపతి, పర్లపెల్లి రామస్వామి, గంద్ర దామోదర్ రావు, ఆంజనేయులు, బేబి శ్రీను, జనగామ శ్రీను, గౌస్, వెంకట్ రెడ్డి, జావిద్ పాషా, పొలాడి శ్రీనివాస్, గోపి, డి.లచ్చన్న, ఎండి.ఖాసీం, కె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో శుభ్రత చేపట్టిన బిజెపి రామగుండం నాయకులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ తెలంగాణ పవర్ ప్లాంట్ పరిధిలోని పోచమ్మ ఆలయం వద్ద



బిజెపి రామగుండం నాయకులు గురువారం శుభ్రత చేపట్టారు. ఆషాఢ మాసం ఆరంభం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున ఆలయానికి వచ్చే నేపథ్యంలో ఆలయం చుట్టూ పక్కల పరిశుభ్రత లేదన్న విషయం గమనించిన బిజెపి ఎన్టీపీసీ మండల శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ పరిసరాలను బిజెపి కార్యకర్తలు, స్థానికులతో కలిసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే దేవాలయాలు శుభ్రంగా ఉండటం సమాజానికి మంచి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ప్రజల విశ్వాసానికి కేంద్రంగా ఉండే ఇలాంటి ప్రదేశాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ బిజెపి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, బిజెపి సీనియర్ నాయకుడలు తోట కుమారస్వామి, సిలువేరు అంజి, కుండుముల సంజీవ్, ఈదునూరి చిరంజీవి, ఈదునూరి శ్రీకాంత్, మంథని సంపత్, అల్లనేరడి సంతోష్, దేవేందర్, అంజయ్య, బూతూర్పి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై సర్కార్ చిన్న చూపు

**ఫీజు రియంబర్స్మెంట్ విడుదల పట్ల ప్రభుత్వం వివక్షతను విడనాడాలి**

**సీఎం వద్ద విద్యాశాఖ ఉన్న సమస్యల పరిష్కారం లేదా?**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్**

**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థుల పట్ల వివక్షత చూపుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా విద్యారంగంపై రాష్ట్ర సర్కార్ చిన్న చూపు చూస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ అన్నారు.సిఎం వద్దే విద్యాశాఖ ఉన్న సమస్యల పరిష్కారం ఇంకెప్పుడు అన్నారు. ఈ మేరకు గురువారం చొప్పదండి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటూ తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్,



స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయడంతో పాటు విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దశల వారీగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ మండల నాయకులు సతీష్, రాజు, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు ఈ మేరకు గ్రామానికి చెందిన గట్టు బాబు రవి చోటు బృందము కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు

# ప్రభుత్వ భవనాలలోకి అంగన్వాడి కేంద్రాల తరలింపుతో తీవ్ర ఇబ్బందులు

**ఇబ్బంది పడుతున్న గర్భిణీ స్త్రీలు పిల్లలు**

**ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయం**

**అద్దె చెల్లించలేము అని అంటున్న అధికారులు**

**పాత అద్దె భవనాలలోనే అంగన్వాడీల నడిపించాలని కోరుతున్న ప్రజలు**



**చొప్పదండి ప్రభాతవార్త,** ఉన్నతాధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో అంగన్వాడీలకు వచ్చే గర్భిణీ స్త్రీలు పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు చొప్పదండి పట్టణంలో 14 అంగన్వాడి సెంటర్లను నిర్వహిస్తు న్నారు పురపాలక సంఘం పరిధిలో 14 వార్డులు ఉండగా 14 అంగన్వాడి సెంటర్లు నడుస్తున్నాయి ఈ సెంటర్లు గతంలో ఆయా సంబంధిత వార్డులలో అద్దె భవనాలలోనే నిర్వహించేవారు సంబంధిత వార్డులలో అంగన్వాడి సెంటర్లను నిర్వహించడంతో పిల్లలను అంగన్వాడి సెంటర్లకు తీసుకొని రావడానికి తల్లిదండ్రులకు సులువుగా ఉండేది గర్భిణీ స్త్రీలు కూడా తక్కువ దూరం ఉండడంతో కాలినడకన అంగన్వాడి సెంటర్ కు వచ్చి పౌష్టికాహారాన్ని తీసుకునేవారు గత కొద్ది కాలంగా ప్రభుత్వ అధికారులు అంగన్వాడీ అద్దె భవనాలకు అద్దె చెల్లించలేమని ప్రభుత్వ భవనాల్లోకి మారాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు ఈ నేపథ్యంలో చొప్పదండి పట్టణంలోని షెడ్యూల్ కులాల బాలుర సమీకృత వసతి భవనంలో ఒక గదిలో నాలుగు అంగన్వాడిసెంటర్లను ఇస్తున్నారు ఈ వసతి గృహంలో సుమారు 270 మంది పైగా విద్యార్థులు వసతి పొందుతున్నారు ఇదే భవనంలో నాలుగు అంగన్వాడి సెంటర్లను నిర్వహించడంతో ఆ విద్యార్థులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఇద్దీల ఉండగా గర్భిణీ స్త్రీలు సుమారు కిలోమీటర్ నుండి రెండు కిలోమీటర్ల దూరం వరకు అంగన్వాడి సెంటర్ కు కాలినడకన రావాల్సి వస్తుంది దీంతో వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు పిల్లల తల్లిదండ్రులు కూడా ఇదే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కొందరు దూరంగా ఉంది అనే ఆలోచనతో పౌష్టికాహారాన్ని కూడా తీసుకోవడానికి అంగన్వాడి సెంటర్ కు రావడం లేదు అలాగే హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ఒక అంగన్వాడీ సెంటర్లలో మూడు సెంటర్లను నిర్వహిస్తున్నారు. ఈ మూడు సెంటర్ల లబ్ధిదారులు కూడా ఇవే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న భవనంలో రెండు సెంటర్లను నిర్వహిస్తున్నారు. గతంలో గ్రంధాలయ ముందు నిర్వహించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును ఒక సెంటర్కు కేటాయించగా దానికి తలుపులు, కిటికీలు లేవు అనే దీవంతో ఒక సెంటరు మారలేదు ప్రభుత్వం అద్దె భవనాలకు అద్దె చెల్లించ లేమని ఉన్నత అధికారులు అంగన్వాడి ఉపాధ్యాయుల కు తెలపడంతో వారు అధికారులు చూపెట్టిన ప్రభుత్వ భవనాలలోకి మారారు కానీ అంగన్వాడి పిల్లలు గర్భిణీ స్త్రీలు మాత్రము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అంగన్వాడి సెంటర్లను పాత స్థానాలలో విధావిధిగా కొనసాగించాలని చొప్పదండిపట్టణంలోని అన్ని వార్డుల ప్రజలు జిల్లా కలెక్టర్ ను ఐసిడిఎస్ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## విద్యార్థులకు నోటు బుక్కుల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్మలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు ఈ మేరకు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్ గౌడ్.. ముద్దంకుమార్.. వేదిరే సత్యం. మధిరె రాజమౌళి.. గుమ్మల సత్యం.. రాయమల్లు కొమ్ము మల్లేశం.. కదారి గంగరాజు కోలాపూర్ అజయ్.. రామదుగు ప్రవీణ్.. కాశవేని మల్లేశం మండల రఘు. మండల శ్రీనివాస్. పోరండ్ల మునేందర్. మండల లక్ష్మయ్య కర్ర సందీప్.కొమ్ము అరవింద్ ప్రభుత్వ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త,** ఉత్తరాఖండ్ లోనిహరిద్వార్ లో నిర్వహించిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అభినందించి సన్మానించారు ఈ మేరకు చొప్పదండికి చెందిన భూసారపు వెంకటేష్ మూడు గోల్డ్ మెడల్స్ సాధించాడుచొప్పదండి కి చెందిన ఇద్దరు ఆర్నాకొండ గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థునులు గోల్డ్ మెడల్ సాధించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం వీరిని అభినందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండగట్టు దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డిచొప్పదండి పట్టణ మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఒలాల కృష్ణ హరి, ఆర్నకొండ మాజీ సర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి సినిమా పాటల రచయిత తెలుగు భాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లిపత్రపతి శ్రీనివాస్ కోచ్ శ్రీ గాద సంతోష్, రమ్య , భూసారపు శ్రీనివాస్ పాల్గొన్నారు



## ప్రకృతి సంరక్షణలో వృక్షాల పాత్ర కీలకం

**గైడ్ ఉపాధ్యాయులు కర్ర వెంకటరామిరెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రకృతిని సంరక్షి ంచడంలో వృక్షాల పాత్ర క్రియా శీలకంగా ఉంటుందని గైడ్ సైన్సు ఉపాధ్యాయులు కర్ర వెంకటరామిరెడ్డి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏడవ తరగతి విద్యార్థులకు భూమికూతను అరికట్టడంలో ప్రాజెక్టులో భాగంగా ఎస్సారెస్పీ ఉపకార సమీపంలో విద్యార్థులతో మొక్కలను నాటించి వారికి అవగాహన కల్పించారు నేడు నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదుగుతాయని అనంతరం భూమి కోతను అరికట్టాయని పేర్కొన్నారు ప్రతి విద్యార్థి ఇంటి సమీపంలో కూడా మొక్కలను నాటు కోవాలని సూచించారు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యారు లకు అవగాహన పరిచారు ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటడం ద్వారా స్వయంగా వాటి ఉపయోగాలను తెలుసు కుంటున్నారని తెలిపారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఉపాధ్యాయుని ప్రత్యేకంగా అభినందించారు

## తాటిపల్లి గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్షలు

**మల్యాల, ప్రభాతవార్త**



మల్యాల మండలం తాటిపల్లి లో గల ప్రభుత్వ బాలికల గురుకుల విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న 6,7,8 తరగతులలో సీట్ల భర్తీకై గురువారం పాఠశాలలో విద్యార్థులకు ప్రవేశ పరీక్షను నిర్వహించారు, ఆయా తరగతులకు 368 మంది దరఖాస్తు చేసుకోగా గురువారం జరిగిన అర్హత ప్రవేశం పరీక్షకు 325 మంది హాజరయ్యారు, మల్యాల మండలం విద్యాధికారి జయసింహారావు పర్యవేక్షణలో పరీక్షలు జరగా, బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస పాల్గొన్నారు

## నేడు మల్యాల లో సహకార సంఘాల సేవలపై అవగాహన

**మల్యాల, ప్రభాతవార్త** అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకొని మల్యాల మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్లో శుక్రవారం రోజు మధ్యాహ్నం 3 గంటలకు సహకార సంస్థల పాత్ర, ప్రాధాన్యత అంశంపై విద్యార్థులకు ప్రోత్సాహక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సహకార సంఘ అధికారులు తెలిపారు, మల్యాల మండలంలోని మల్యాల ,తక్కల్లపల్లి, నూకపల్లి, పోతారం వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు,

# ముంపు గ్రామాల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం విఫలం

◆ వేములవాడ అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు శేఖర్ గౌడ్

◆ముంపు గ్రామాల సమస్యలపై నంది కమాన్ వద్ద మీడియా సమావేశం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



మధ్య మానేరు జలాశయంలో ముంపునకు గురైన నిర్వాసితుల సమస్యలను పరిష్కరిం చడంలో గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికే ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరించడం విడ్డూరంగా ఉందని అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ అన్నారు. వేములవాడ నంది కమాన్ వద్ద ఆయన పలువురు నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ పార్టీ నిర్వాసితులను నిండా ముంచిందని, ముంపు గ్రామాల్లో నిర్వాసితులకు అందాల్సిన పరిహారాలను ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాసితులకు ఏదో చేస్తున్నట్లు ఆశలు కల్పిస్తూ నిర్వాసితులను ఆదుకుంటామని చెప్పడం సిగ్గుచేటని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆడుతున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఆటలు సాగవని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎర్రం మహేష్,ఏ రెడ్డి రాజిరెడ్డి ,గుండెకార్ల లక్ష్మణ్, నర్సింగ్ రోజు శంకర్, రేగుల పరుశురాం, శ్రీనివాస్ రెడ్డి, జింక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# చతుర్వేద స్మార్త పరీక్షలు వేములవాడలో ఏర్పాటు చేయడం అభినందనీయం

- నాలుగు వేదాలు చదివే పాఠశాల ఒక్క వేములవాడలోనే ఉంది

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

దేశ వ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహించే చతుర్వేద స్మార్త పరీక్షలు తెలంగాణ రాష్ట్రంలోని వేములవాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు గురువారం జరిగింది. పరీక్షల ప్రారంభంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి, ఆలయ ఈఓ రాధాబాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నాలుగు వేదాలు చదివే పాఠశాల ఒక్క వేములవాడలోనే ఉందని అన్నారు. ఇది వరకు తిరుమల తిరుపతిలో నిర్వహించే పరీక్షలు నేడు రాజన్న సన్నిధిలో నిర్వహించి, వారికి స్టాలు పంపిణీ చేయడం మన ప్రాంతం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం వేములవాడ ఆలయ అభివృద్ధికి మొదటి దశలో 150 కోట్లు



కేటాయించడం జరిగిందని అన్నారు. రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల్లో విస్తరణ చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి సందర్భంలో జాతీయ స్థాయిలో నిర్వహించే వేద పరీక్షలు వేములవాడ రాజన్న సన్నిధిలో నిర్వహించడం శుభసూచకమని అన్నారు. అనంతరం తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందని అన్నారు. చాలా సార్లు ఆ స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. ఆలయానికి చాలా ప్రాచీన ప్రాముఖ్యత కలిగి ఉందని, ప్రభుత్వం తలపెట్టిన రాజన్న ఆలయ విస్తరణ ఎలాంటి ఆటంకం లేకుండా విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలోజరగాలని ఆకాంక్షించారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన వసతులు, దర్శన భాగ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నందుకు అభినందనలు తెలిపారు.

# కట్టలింగంపేట అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు

చందుర్తి జూన్ 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కట్ట లింగంపేట అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు జన్మదిన వేడుకలు నిర్వహించారు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు మంజుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు జన్మదిన వేడుకలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు, అలాగే గర్భవతులకు, బాలింతల సంరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు పాల్గొన్నారు. అలాగే రామన్నపేట అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు రాజూరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బీరు బాటిల్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు

◆ వరుస సంఘటనలతో బెంబేలెత్తుతున్న మద్యం ప్రియులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని మహాలక్ష్మి వైన్స్ దుకాణంలో బీరు సీసాల్లో పలుమార్లు వ్యర్థ పదార్థాలు దర్శనం ఇవ్వడంతో ఇదేంది అని ప్రశ్నించగా బీరుకు బదులు బీరు ఇస్తామని వైన్స్ దుకాణం సిబ్బంది చెప్పినట్లు పలువురు అంటున్నారు. తాజాగా ఓ యువకుడు బీరు కొనుగోలు చేసి చూడగా అందులో వాటర్ బాటిల్ ప్లాస్టిక్ వ్యర్థం అగుపడంతో ఆ యువకుడు కంగుతిన్నాడు. ఇదేంటని సిబ్బందని నిలదీయగా మాకు సంబంధం లేదు నీవు ఎక్కడైన చెప్పుకో అని దురుసుగా ప్రవర్తించినట్టు ఆ యువకుడు తెలిపాడు. ఆ బీరు బాటిల్ ఇస్తే మరొకటి ఇస్తానని సిబ్బంది చెప్పడంతో.. ఇలా ఎంత మందిని మోసం చేస్తారని యువకుడు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్లాస్టిక్ వ్యర్థాలను గమనించకుండా బీరును తాగితే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కాగా ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి మహాలక్ష్మి వైన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రహదారి నిర్మాణానికి చర్యలు చేపడుతాం

**పంచాయత్ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు**

చందుర్తి జూన్ 3 ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి కిష్టంపేట రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని చందుర్తి పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు, రహదారి ఇలా..... ప్రయాణం ఎలా... బురదమయంగా మారిన రహదారి బండపల్లి కిష్టంపేట రహదారి అనే వార్త కథనం ఈనెల రెండవ తేదీన వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్‌లో ప్రచురణ కాగా పంచాయతీరాజ్ అధికారుల స్పందించారు, మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపమని నిధులు మంజూరు కాగానే రహదారి కి మరమ్మత్తులు చేపడతామన్నారు.

## వేములవాడ వార్త

# కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ సాయికుమార్‌ను సన్మానించిన ప్యాక్స్ పాలకవర్గం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేడీసీసీ బ్యాంకు మేనేజర్ సాయి కుమార్ బదిలీ అయ్యారు. వారి స్థానంలో పవన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, పాక్స్ ఛైర్మెన్ ఏనుగు తిరుపతి రెడ్డి ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గం ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చిత్రపటం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మేనేజర్ సాయికుమార్ చేసిన సేవలను కొనియాడారు. వినియోగదారులకు ఎంతగానో సేవలందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, తదితరులు ఉన్నారు.

# టీబీ నిర్మూలన కోసం సమిష్టిగా పనిచేయాలి

◆ హెల్త్ సూపర్వైజర్ గంగం రాజు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంవట్టెముల గ్రామ పంచాయతీ ఆవరణలో టీబీ నివారణ లక్ష ్యంగా ఖిటీబీ ముక్త్ భారత్ఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్టెముల సబ్ సెంటర్ పరిధిలోని ఫాజుల్ నగర్, తుర్కాశి నగర్ గ్రామాల నుండి మొత్తం 72 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా, వారిలో 9 మందిలో తెమడ లక్షణాలు గుర్తించబడ్డాయి. అదే విధంగా, మరింత వైద్య పరీక్షల నిమిత్తం 16 మందిని వేములవాడ ఏరియా ఆసుపత్రికి ఎక్స్‌రే కోసం పంపించారు. ఇది టీబీని తొలిదశలోనే గుర్తించి, తగిన చికిత్స అందించేందుకు చర్యలుగా వైద్య శాఖ చేపట్టిన చర్యల్లో భాగం గానే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ నిర్మూలన కోసం సమిష్టిగా కృషి చేయాలని, ప్రజలు ఆరోగ్య పరీక్షల విషయంలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు గంగం రాజు, సెక్టార్ సూపర్వైజర్ రాజయ్య, సీనియర్ టీబీ సూపర్వైజర్ గంగాధర్, ఎంఎల్‌హెచ్‌పీ ప్రసూన, ఏఎన్ఎంలు లత, రిబికతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు సమక్షంలో గురువారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరి బాలుర పాఠశాలలో బిఎల్వో లో, సూపర్ వైజర్లకు ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు వారికి అందజేశారు. ఎన్నికల సంఘం రూపొందించిన నియమాల ప్రకారం వాటిని పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య, మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, ఆరైలు శేఖర్, రంజిత్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ.300కోట్లతో నిర్మించే రింగ్‌రోడ్‌తో ప్రజలకు ఉపయోగం లేదు

### గ్రీన్‌ఫీల్డ్ హైవే పక్కనే రింగ్‌రోడ్డుతో ప్రయోజనం ఏంటో ప్రజలకు చెప్పాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త



రింగ్ రోడ్ పేరుతో రూ .300 కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం వృధా చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్‌పల్లి సమీపంలో రెండు రోజుల క్రితం రింగ్ రోడ్ నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేసిన స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూచిరాజ్‌పల్లి సమీపంలో మంథనికి చెందిన సీఎల్ రాజంకు సంబంధించిన భూమి రియల్ ఎస్టేట్ కోసం మంత్రి రింగ్ రోడ్‌ను తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. రూ.300కోట్లతో చేపట్టే ఈ రింగ్ రోడ్‌తో మంథని ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేదని, దీని ద్వారా మంథనికి నష్టమే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతోందని, నియోజకవర్గంలో 38 కిలోమీటర్ల మేర నిర్మాణానికి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ హైవే ద్వారా గోదావరి నది అవతలి నుంచి అడవి శ్రీరాంపూర్ దాకా వెళ్లే అవకాశం ఉందన్నారు.అయితే ఈ హైవేలో నాలుగు చోట్ల ఇంటర్ చేంజ్‌లు వస్తున్నాయని, అడవిశ్రీరాంపూర్, బేగంపేట, పుట్టపాక, పోతారంలో ఇంటర్ చేంజ్‌లు ఏర్పాటు చేస్తున్నారని, ఈ క్రమంలో రింగ్ రోడ్‌తో ప్రయోజనం ఏంటని ఆలోచన చేయాలన్నారు. హైవే నిర్మాణం జరిగితే పెద్దపల్లి నుంచి వచ్చే వాళ్లు హైవే ద్వారా గోదావరినది అవతలికి వెళ్లే అవకాశాలు ఉన్నాయని, రింగ్ రోడ్డు మాత్రం శివ్వారం వరకు మాత్రమే ఉంటుందని, మళ్లీ చెన్నూర్ లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే 20నుంచి 30కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని వివరించారు. రింగ్ రోడ్ పేరుతో రైతుల నుంచి భూములు లాక్కుంటారని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రైతుల నుంచి భూములు ఎలా గుంజుకున్నారో అదే రీతిలో ఇక్కడ కూడా జరుగుతుందని ఆయన అన్నారు. ఒకవైపు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతుంటే పక్కనే రింగ్ రోడ్డు నిర్మాణం ఎందుకు చేస్తున్నారనే విషయాన్ని కనీసం ప్రజలకు వివరించడం లేదన్నారు. రింగ్ రోడ్ పేరుతో వృధా చేసే రూ.300కోట్లతో మంథనిని అద్భుతంగా తీర్చిదిద్దు. కోవచ్చుని, తద్వారా మంథనికి మరింత వెలుగులు వస్తాయన్నారు. అభివృద్ధి పనుల పేరుతో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆలోచన లేకుండా చేపట్టిన అభివృద్ధి పనులపై నిలదీయాలన్నారు. తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, అడ్డుకోవడం లేదని కేవలం ప్రజలకు ఉపయోగపడే రీతిలో అబివృద్ధి చేయాలనే ఆకాంక్ష మాత్రమే తమదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, కాయేత సమ్మయ్య, రాజు గౌడ్, శంకర్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని వార్త

## పోలీస్ ఉన్నతాధికారులను కలసిన జిల్లా ఆర్టిఏ మెంబర్

మంథని ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ నెంబర్ మంథని సురేష్ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఏసిపి మడత రమేష్ లను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం సమర్పించారు. ఈ సందర్భంగా వారితో పలు సమస్య పైన చర్చించారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, ఇతర సమస్యలపై ఆయన మాట్లాడారు. దీనికి పోలీసు ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించినందుకు ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



మంథని ప్రభాతవార్త

పట్టణంలోని బోయినిపేట ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం బోయినిపేట లక్ష్మీ ్మ దేవి ఆలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం కుల పెద్దలుగా అట్టెం రాజు, సుంకరి జగదీశ్వర్, పోతరవేణి నడిపి రాజు లను ఎన్నుకున్నారు. అకౌంటెంట్ గా రాచకొండ రాజేందర్‌రికార్డు అసిస్టెంట్ గా జడిగల రాము లను నియమించారు. నూతనంగా ఎన్నికైన వారిని సభ్యులు ఘనంగా శాలువా లతో సన్మానించి అభినందించారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులు హామీ ఇచ్చారు.

# రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు

### జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

మంథని ప్రభాతవార్త



రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, క్లిష్టమైన కేసులు మినహా ఎటువంటి కేసులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. గురువారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మంథని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం మంత్రి శ్రీధర్ బాబు రివ్యూ మీటింగ్ లో మంథని సామాజిక ఆసుపత్రి నుండి రిఫరల్స్ ఎక్కువగా చేస్తున్నారని, వైద్యులు సకాలంలో స్పందించడం లేదని, ఇటువంటి లోపాలను సరి చేయాలనీ మంత్రి ఆదేశించారని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు మంథని లోని సామాజిక ఆసుపత్రి, ఎంసిహెచ్ రెండు ఆసుపత్రులలో బయోమెట్రిక్ పరికరాలు, సి సి కెమెరా లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పార్టీషన్ ద్వారా ఓ పి గదులను పెంచి పేషెంట్ యొక్క గొప్యతను కాపాడేవిదంగా చర్యలు చేపడుతామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి పైన నమ్మకం పెంచుకొనే విదంగా ఒక స్కానింగ్ పరికరం, నవ జాత శిశువు లకు ట్రీట్మెంట్ చేయడానికి ఒక ఫోటో థెరఫీ, వార్మర్ లను జిల్లా కలెక్టర్, పెద్దపల్లి సహకారం తో అతి త్వరలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పేషెంట్ రిఫరల్ పైన దృష్టి సారించి అత్యవసరం అయినా, క్లిష్ట పరిస్థితి లో వున్నా పేషెంట్ తప్ప మిగతా పేషెంట్ లకి మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందేవిదంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయన వెంట డి.సి.హెచ్.ఎస్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సామంత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కమిటీల ఏర్పాటు

మంథని రూరల్ ప్రభాతవార్త



మంథని బిజెపి పార్టీ పట్టణ కమిటీలను ఏర్పాటు చేశారు. గురువారం మంథని పట్టణం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర శాఖ సూచన మేరకు జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్ర పట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ పట్టణ కమిటీలను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పట్టణ ఉపాధ్యక్షులుగా ఆకుల అరుణ్, దాసరి శ్రావణ్, బొల్లంపల్లి లక్ష ్మణ్, శ్రీరామోజు లక్ష ్మణ్, ప్రధాన కార్యదర్శిగా సామల అశోక్, ఎడ్ల సాగర్, కార్యదర్శులుగా పార్వతీ విష్ణు, మాచిడి శ్రీధర్, వేల్పుల సత్యం, దూడపాక రోజా, కోశాధికారిగా వోడ్నాల శ్రీనివాస్, లను నియమించారు. నూతనంగా ఏర్పాటు అయిన కమిటీ సభ్యులు జిల్లా మాజీ అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. మంథని పట్టణంలో ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేస్తూ, వచ్చే స్థానిక సంస్థని కన్ను విజయబావుట ఎగరవేసేలా ముందుకు వెళ్తామని వారు తెలిపారు.

## త్వరలో నంది మేడారం ఆసుపత్రి ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రూ.5.70కోట్ల వ్యయంతో ధర్మారం మండలం నందిమేడారంలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణం పనులు 95శాతం పూర్తయ్యాయని, త్వరలో ఆసుపత్రి ప్రారంభోత్సవం జరుగుతుందని జిల్లా పర్యవేక్షకులు డాక్టర్ కే.శ్రీధర్ తెలిపారు. గురువారం నందిమేడారం ఆసుపత్రి నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్యులు, ఇతర సిబ్బందిలో కొంత మందిని రెగ్యూల ప్రతిపాదికన నింపడం, ఆసుపత్రి నడిపేందుకు అవసరైన మిగతా సిబ్బందిని గుర్తించి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, ఇతరత్రా సామగ్రిని సమకూర్చుకోవడానికి కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు.ఈ ఆసుపత్రిలో త్వరలో ప్రసూతి, పిల్లల, మత్తు వైద్య నిపుణులను, జనరల్ డాక్టర్లను నింపే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు.

## అధికారుల క్వార్టర్ల కౌన్సెలింగ్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో క్వార్టర్ లేని, ఛేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆర్జీ 2, 3, ఎఎల్‌పి, ఓసిపి 1 అధికారులకు ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి అరవింద రావు క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 31 క్వార్టర్లకు గాను 40 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్‌కి 33 మంది హాజరయ్యారు. ఇందులో 19 మంది అధికారులు క్వార్టర్లను తీసుకున్నారు.

## కెడిసిసి బ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన పవన్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణ కెడిసిసి బ్యాంక్ మేనేజర్‌గా పవన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మేనేజర్‌గా విధులు నిర్వహించిన సాయికుమార్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో పవన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి కెడిసిసి డైరెక్టర్, పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం పాలక వర్గం ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చిత్ర పటం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మేనేజర్ సాయి కుమార్ చేసిన సేవలను కొనియాడారు. వినియోగదారులకు ఎంతగానో సేవలదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, తదితరులున్నారు.

## మలేసియా సదస్సుకు జగిత్యాల జిల్లా వాసి

### గల్ఫ్ కార్మికుల స్థితిగతులపై అంతర్జాతీయ సదస్సు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మలేసియా రాజధాని కౌలాలంపూర్ లో జరుగుతున్న వలస కార్మికుల అంతర్జాతీయ సదస్సుకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలానికి చెందిన, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైండ్ల రాజిరెడ్డి హాజరవుతున్నారు. గురువారం ఉదయం వెళ్లారు. ఈ నెల 4, 5, 6 తేదీలలో బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యుఐ) అనే అంతర్జాతీయ కార్మిక సమాఖ్య, గ్లోబల్ ఆర్గనైజింగ్ అకాడమీ (జిఓఏ) సంయుక్తంగా మూడు రోజుల వలస కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నది. కార్మికుల వలసలు పెద్ద ఎత్తున జరుగుతున్న ఆసియా, గల్ఫ్ దేశాల పరిస్థితులపై చర్చ జరుగుతుందని రాజిరెడ్డి తెలిపారు. నేపాల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా, గల్ఫ్ దేశాల ప్రతినిధులు... కార్మికులను పంపే దేశాలు, ఉద్యోగాలు ఇచ్చే దేశాల మధ్య సమన్వయం గురించి ప్రత్యక్ష చర్చలు జరుపుతారని ఆయన తెలిపారు.

## రోడ్డు పక్కన పొంచి ఉన్న ప్రమాదం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



సీతారాంపూర్ గ్రామ స్టేజి నుండి చిగురుమామిడి కి వెళ్లే ప్రధాన రహదారి క్రాసింగ్ పక్కన వ్యవసాయ బావి చుట్టు ఉన్న సిమెంట్ గోడ ధ్వంసం అయి ప్రమాదకరంగా మారిన దృశ్యం గురువారం రోజున ప్రభాత వార్త కెమెరాకు చిక్కడం తో క్లిక్ అనిపించడం జరిగింది. రాత్రి సమయంలో అదుపు తప్పితే వాహనాలు నేరుగా బావిలో పడే ప్రమాదం పొంచి ఉన్నది. కావున వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని, ఆర్ అండ్ బీ శాఖ వారు త్వరగా స్పందించి పొంచి ఉన్న ప్రమాదం నుండి వాహన దారులను రక్షి ంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎంపి కెప్టెన్ కు విశాఖ శ్రీ శారదా పీఠ ఉత్సవాలకు ఆహ్వానం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

హైదరాబాద్ నగరం చందానగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశాఖపట్నం శ్రీ శారదా పీఠం ఆధ్వర్యంలో జూలై 10 నుండి సెప్టెంబర్ 7 వరకు జరిగే చాతుర్మాస్య దీక్ష ఉత్సవాల ఆహ్వానాన్ని శారదాపీఠ ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మాజీ ఎంపి లక్ష్మికాంతరావు – సరోజిని దేవి దంపతులకు గురువారం అందజేశారు. తమ నివాసానికి వచ్చిన స్వామి వారికి కెప్టెన్ దంపతులు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎంపి కెప్టెన్ తో పాటు మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ దంపతులను చాతుర్మాస్య దీక్ష ఉత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను స్వామి వారు అందజేశారు. ఈ సందర్భంగా స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి కెప్టెన్ దంపతులను ఆశీర్వదించారు.

## దుబ్బ రాజన్న రినోవేషన్ కమిటీ నియామకం

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలంలో పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బరాజేశ్వర స్వామి దేవాలయం రినోవేషన్ కమిటీ ని నియమించారు, దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థాన రినోవేషన్ కమిటీ సభ్యులు గా1.కొండ్ర రామచంద్ర రెడ్డి 2.వాసం శ్రీనివాస్ 3.ఉరుమడ్ల పోషాలు 4.రంగు శంకర్ 5.పంగ కిష్టయ్య 6.మత్లాపురం శంకర్ 7.పిన్నం సత్యం 8.కొలాపాక రవి 9.చెట్ల శేఖర్ 10.సుర సత్యనారాయణ రెడ్డి 11.మానుక గంగవ్వ ను నియమించారు, వారు ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ కొండ సురేఖ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపినారు.

## మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### చందుర్తి ఎంపీడీవో రాధ

చందుర్తి: జూన్ 3 ప్రభాతవార్త:



గ్రామాల్లోని నర్సరీలో మొక్కల సంరక్షణపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని చందుర్తి ఎంపీడీవో రాద నిర్వాహకులకు సూచించారు. చందుర్తి మండలం మర్రిగడ్డ, లింగంపేట, కొత్తపేట గ్రామాలలో ఉపాధి హామీ నర్సరీలను, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలను ఎంపిడిఓ రాధ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనితీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు ప్రతిరోజు హాజరయ్యేలా చూడాలని, గర్భిణులకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఆమె వెంట ఎంపీఓ ప్రదీప్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి ఉన్నారు .

## పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి వేముల సరోజినీ ప్రభాకర్ రావు పదవి విరమణ మహోత్సవం సందర్భంగా వారి స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయ సంఘ నాయకులు నరేందర్ రావు, ఒడ్నాల రాజశేఖర్,మహిపాల్ రెడ్డి, దేవయ్య, మలహళ్ రావు, అశోక్ రావు, మదన్ మోహన్ రావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## గల్ఫ్ కార్మిక నాయకునికి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక భరోసా

ఎండపల్లి ప్రభాతవార్త:



గల్ఫ్ కార్మిక నాయకునికి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక భరోసా కల్పించారునిజామాబాద్ జిల్లా జక్రాన్ పెల్లి మండలము కు చెందిన గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక బెహరాన్ ఉపాధ్యక్షులు పెద్ద భూమన్న ఆరోగ్యం బాగా లేకపోవడం వల్ల గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సైనికులం కలిసి వారికి మనోధర్యం కల్పించడం జరిగింది, వెంటనే తమవంతుగా 1,05,000 ఒక లక్ష ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమందికి కార్మికులకు అండగా నిలిచిన భూమన్నకు ఆరోగ్యం బాగా లేకపోవడం మమ్మల్ని ఎంతగానో బాధింపజేసింది అందులో భాగంగా గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక వ్యవస్థాపకులు దొనికెని కృష్ణ ఆదేశానుసారం అంతర్జాతీయ అధ్యక్షులు రత్నగిరి వంశి అలాగే ఎండపల్లి మండలానికి చెందిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గొల్లపల్లి సత్యం గౌడ్ ఉపాధ్యక్షులు సముద్రాల తిరుపతి ఉపాధ్యక్షులు వసంత్ రెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొండా సదాశివ్ సారంగాపూర్ మండల అధ్యక్షులు బద్దెల గంగరాజ్యం రావడం జరిగింది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త కోనరావుపేట:



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ అన్నారు.మండల కేంద్రంలోని ఒడెర కాలనీలో డ్రై డే నిర్వహించి, ఫీవర్ సర్వే చేయించి సీజనల్ వ్యాధుల పట్ల గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి పూలకుండీలు,సంపులు,పాత టైర్లు , కుండల లో నీరు నిల్వ ఉండటం వలన దోమల వృద్ధి చెందుతాయి అని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు.ఆయన వెంట మండల వైద్యాధికారి డా,, చిరం జీవి, సి హెచ్ ఓ కృష్ణ మూర్తి, మోహన్, సూపర్ వైజర్ రషీద్,సువర్ణ ,పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, ఏఎన్ఎం సరిత ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్లిన మండల వ్యవసాయ అధికారి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న నక్క రాజుల నాయుడు ఏడీఏ గా ప్రమోషన్ పొంది జగిత్యాల జిల్లా వ్యవసాయం కార్యాలయం నకు వెళ్లినట్లు తెలిసింది. గురువారం రోజున ఏడీఏ గా అక్కడ విధుల్లో చేరినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం వారి స్థానం లో చిగురుమామిడి మండల వ్యవసాయ అధికారిగా కొత్త వారు రావల్సి ఉన్నది. సంవత్సరకాలం పాటు పనిచేసిన రాజుల నాయుడికి రైతులకు చక్కటి సేవల్ని అందించిన మంచి పేరు ఉన్నది. సహకరించిన అధికారులకు, రైతులకు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యం

-పిహెచ్‌సిలో ప్రసవాలు జరిగేలా కార్యాచరణ
-అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు నాటాలి
-మండలంలో నీటి కాల్వలలో సిల్ట్ పూర్తి స్థాయిలో తొలగించాలి
-కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-పాలకుర్తిలో కలెక్టర్ విస్తృత పర్యటన

గోదావరిఖని, ప్రభాతవార్త:

పతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పాలకుర్తి మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం విస్తృతంగా పర్యటించారు. పాలకుర్తి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, రామారావు పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,





అంగన్వాడీ కేంద్రం, జయ్యారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎస్సీ సంక్షేమ హాస్టల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుట్నూరు గ్రామంలో ఉన్న కేజీబీవీ ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయం, కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనీఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే మార్చి నాటికి ప్రతి ప్రాథమిక విద్యార్థి చదవడం, రాయడం , చదివింది అర్థం చేసుకోవడం, బేసిక్ మ్యాథ్స్ చేసేలా తయారు చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. మండలంలో పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అన్నారు. కొత్తపల్లి ఎంపియూపిఎస్‌లో అదనపు వాష్ బేసిన్, ఇంటర్ లాకింగ్ టైల్స్ వేయాలని, జయ్యారం జడ్పిహెచ్ఎస్‌లో గ్రౌండ్ లెవెలింగ్, స్టేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జయ్యారం ఎస్సి హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్నూరులో మంజూరు చేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సి హాస్టల్ అదనపు డార్మెటరీ, డైనింగ్ హాల్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జయ్యారం గ్రామ పంచాయతీ తాత్కాలికంగా పాఠశాలలోని అదనపు తరగతిలోకి మార్చాలని అన్నారు. కేజీబీవీ పుట్నూరులో అదనపు డ్రైనేజీ డ్రైన్, లైటింగ్, సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని అన్నారు. 400 నుంచి 600 చదరపు గజాల లోపు ఇంటి నిర్మాణం ఉండాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు సకాలంలో పేమెంట్ జరిగేలా చూడాలని అన్నారు. పుట్నూరు పిహెచ్‌సిలో సాధారణ ప్రసవాలు జరగాలని అన్నారు. గర్భిణీ మహిళలను 100 శాతం ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. ఎన్‌సిడి సర్వే పక్కగా నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించాలని, డయాగ్నోస్టిక్ హబ్ వద్ద వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు రోగుల నుంచి శాంపిల్స్ సేకరణ, తరలింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నా రు. అయూష్ విభాగంలో వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీజనల్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. పిహెచ్‌సి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగుకు ప్రతి మండల అగ్రికల్చర్ పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు సాగు జరగాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం పనులు వేగవంతం చేయాలని అన్నారు. రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ లో ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు. మండలంలోని నీటిపారుదల కాలువలలో సెంటు తొలగింపు పనులు పూర్తి చేయాలని అన్నారు. మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పుట్నూరు లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థితిగతుల పై నివేదిక అందించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో రామ్మోహన్ చారి, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, ఎంఈఓ విమల, హౌసింగ్ డీఈ దస్తగిరి, ఏఈ పంచాయతీ రాజ్ రుషి కేష్, ఎంపీఓ సుదర్శన్, వైద్య అధికారులు డాక్టర్ సాయి సూర్య, కేజీబీవీ ప్రత్యేక అధికారి డి.స్వరూప, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌కు, కాళేశ్వరం జోన్‌కు మంచి పేరు తీసుకురావాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

రెండవ రోజు కొనసాగిన కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





రాష్ట్ర, జాతీయ స్థాయిలో రామగుండం కమిషనరేట్‌కు, కాళేశ్వరం జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. రామగుండం కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ రెండవ రోజు గురువారం పలు అంశాలపై అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ పోటీలను నిర్వహించారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ పని తీరును సీపీ ప్రత్యేకంగా పరిశీలించారు. మొదటగా సీపీ పోలీసు జాగిలాల నుండి గౌరవ వందనం అందుకున్న తరువాత జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏవిధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా చూపించారు. బాంబు డిస్పోజల్ ముఖ్యమైన ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుందని, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ ద్వారా భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని, అనుమానస్పదమైన, ప్రమాదకరమైన ఇనుప వస్తువులను ఏ విధంగా నివృత్తి చేయడం జరుగుతుందని బీడీ టీమ్ సిబ్బంది చేసి చూపించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బందిలో సామర్థం, ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకమని తెలిపారు. కాళేశ్వరం జోన్ స్థాయి డ్యూటీ మీట్‌లో 91 మంది అధికారులు, సిబ్బంది కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో, వీడియో గ్రఫీ విభాగాల్లో పాల్గొని వారు కనబరిచిన తమ ప్రతిభ, సామర్థం ఆధారంగా రాష్ట్ర స్థాయిలో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని, ఇక్కడ ఎంపికైై కాళేశ్వరం జోన్ తరపున, రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్‌కు, కాళేశ్వరం జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ బాబురావు, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని,పార్టీల కతీతంగా నిధులు తీసుకవస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజయ్ గురువారం భూమిపూజ చేశారు.ఇందులో భాగంగా మార్కెట్ లో పీరిలా మసిద్ దగ్గర బోర్,గోదకటికె సంఘ భవనం వద్ద నూతన బోర్లకు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే పనులు ప్రారంభించారు.అనంతరం ప్రొసీడింగ్ పత్రాలను వారికి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి సహకారంతో పట్టణంలో రెండు బోర్లు వేయడం జరుగుతుందని,ఇందుకు గాను రూ.3 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని,వెంటనే పనులు ప్రారంభమవుతాయని,నిధులు మంజూరు చేసిన ఎంపీ కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియచేశారు.ఈకార్యక్రమంలో పట్టణ గీతా పారిశ్రామిక గౌడ సంఘ అధ్యక్షులు పూదరి సుధాకర్ గౌడ్, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్,బంగారుకాళ్ల కిషోర్,అంగడి పురుషోత్తం, జియా,నవాబ్, సత్యనారాయణ గౌడ్,ఎస్కే వకీల్, నైమియా,హమీద్,ధని,షేర్, సమీద్,తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లు... ప్రయాణపు పాట్లు

◉ వెల్ది-వేగురుపల్లికి వెళ్లే రోడ్డు అంతా గుంతలే

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు నుండి వెల్ది గ్రామం మీదుగా వేగురుపల్లి కి వెళ్లే రోడ్డు మోకాలి లోతు గుంతలు పడింది. ఈ రోడ్డుపై ప్రయాణం అంటే వాహనాదారులకు ప్రజలకు నరకాన్ని చూపిస్తుంది. వేగురుపల్లి, లక్ష్మీపూర్ నుండి వెల్ది గ్రామం మీదుగా మానకొండూర్, కరీంనగర్ పట్టణానికి వందలాదిమంది గుంతల రోడ్లపై ప్రయాణించాలంటే దుఃఖం వస్తుందని ఆరోపిస్తున్నారు. వెల్ది గ్రామ సరిహద్దులో రహదారి పూర్తిగా పెద్ద పెద్ద కుంతలుగా పడింది. మానకొండూరు నుండి వేగురుపల్లి వరకు రోడ్డు గత కొన్నేళ్లుగా మరమ్మత్తులకు నోచుకోవడం లేదన్నారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అప్పటి ఎమ్మెల్యే, అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మానకొండూరు నుండి వేగురుపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపడతానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తుందని, రోడ్డు మరమ్మతులకు నోచుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. సంబంధిత మండల ఆర్ అండ్ బి అధికారులకు రోడ్ల సమస్యపై ప్రజలు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింగాపూర్ నుండి లక్ష్మీపూర్ వరకు గల ప్రధాన రహదారి రోడంత గుంతలుగా మారడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. పలు గ్రామాలలోని ప్రజలకు ఆరోగ్య సమస్యలపై, గర్భిణీలు అత్యవసర సమావేశంలో కరీంనగర్ పట్టణానికి వెళ్లాలంటే గుంతల రోడ్డుపై నరకంగా మారిందని, ఆస్పత్రికి వెళ్లాలంటే చాలా ఆలస్యం అవుతుందని దీంతో ప్రాణాన్ని గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణించవలసిన దుస్థితి ఏర్పడు తుందన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.